
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 07, ఏప్రిల్ 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## భక్తులకు ఇబ్బంది కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.



2 లో..

### జాయ్ స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# మెగా రక్తదాన శిబిరం

- ఆర్ వి ఎం బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడి సమక్షంలో ఏర్పాట్లు
- భారీ సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసిన గ్రామస్తులు




2 లో..



**చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) -** అన్ని దానాల్లో కన్న రక్తదానం చాలా గొప్పదని రక్తదానం ద్వారా ఒకరి ప్రాణాలు కాపాడిన వారమవుతామని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని జాయ్ స్మైల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంజా రామకృష్ణ (జడ్సన్), కృష్ణవేణి, అన్నారు. శనివారం చంద్రుగొండ మండల పరిధిలోని మద్దుకూరు గ్రామంలో జాయ్ స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

### తెలంగాణ - ఛత్తీష్ ఘడ్ సరిహద్దుల్లో

## భారీ ఎన్కౌంటర్

-భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య కాల్పులు...
- ముగ్గురు మావోయిస్టుల మృతి



2 లో..

### రైతును ఏడిపించిన ప్రభుత్వం

## ఎక్కువ కాలం నిలవదు



3 లో..

# మందలపల్లి లో ఘోర రోడ్డు ప్రమాదం..

తల్లీ, ఇద్దరు కూతుళ్లపైకి ఎక్కి వెళ్లిన లారీ ముగ్గురు మృతి..

2 లో..



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )మండల పరిధిలోని మందలపల్లి రాష్ట్రీయ రహదారిపై శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో తల్లి.. ఇద్దరు చిన్నారులు హృదయం చలించేలా మృతి చెందారు వివరాలు లోకి వెళితే



## మరో పోలీసు ఉద్యోగాన్ని వరించిన ఆ కుటుంబం

-ముగ్గురు అన్నదమ్ములకు పోలీసు ఉద్యోగాలే...
-ఘనంగా సన్మానించిన కాలనీవాసులు

**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-** ఒక కుటుంబంలో ఒక ప్రభుత్వ ఉద్యోగం రావటమే కష్టంగా ఉండే ఈ రోజుల్లో.... ఒకే కుటుంబంలో ఉన్న ముగ్గురు అన్నదమ్ములకు పోలీసులు ఉద్యోగాలు వరించాయి..



2 లో..

# జాయ్ స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం








ఈ కార్యక్రమంలో ఆర్ వి ఎం బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు కన్న సమక్షంలో ఖమ్మం సిరి బ్లడ్ బ్యాంకు ప్రెసిడెంట్ హనీఫ్ రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఆర్ వి ఎం బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు కన్నా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రక్తం నిలువలు బ్లడ్ బ్యాంకుల్లో పూర్తిస్థాయిలో పడిపోయాయన్నారు.

దీంతో ఎంతో మంది రోగులు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, తలసేమియా వ్యాధిగ్రస్తులు, వివిధ రకాల అనారోగ్య సమస్యలతో లతో బాధపడుతున్న వారికి సరైన సమయంలో రక్తం అందక మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రక్తం కృతిమంగా ఎక్కడ లభించదని కేవలం మనుషుల ద్వారా మాత్రమే లభిస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రమాదంలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని కోరారు. ముఖ్యంగా ఎవరైనా రక్తం కోసం ఇబ్బంది పడుతుంటే ముందుగా వారి కుటుంబ సభ్యులను సంప్రదించాలన్నారు. వారి కుటుంబంలో ఎవరికో ఒకరికి అదే బ్లడ్ గ్రూపు దొరుకుతుందని, దీంతో బాధితులను త్వరగా కాపాడొచ్చు అన్నారు. కుటుంబంలో ఎవరూ అందుబాటులో లేని పక్షంలో ఫౌండేషన్ వారిని సంప్రదించాలని కోరారు. అనంతరం జాయ్ స్మైల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాస్టర్ జడ్సన్ మాట్లాడుతూ తానూ 18 సంవత్సరాల వయసులో తీవ్ర అనారోగ్యానికి గురైనప్పుడు తనకు రక్తం కావాల్సి వచ్చిందని, ఆ సమయంలో రక్తం ఎక్కించకపోతే తన ప్రాణాలు గాలిలో కలిసిపోయేవన్నారు . ఆ సమయంలో తన అమ్మ రక్తం కోసం కొత్తగూడెంలో తిరగని చోటు అంటూ లేదని, అయినా ఎక్కడ కూడా రక్తం దొరక్క పోవడంతో ఆఖరికి ఏ దిక్కు తోచని స్థితిలో ఆసుపత్రి ఎదురుగా కూర్చుని తన అమ్మ రోదిస్తున్నదని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో ఎవరో మహానుభావుడు దేవుడిలా వచ్చి నేనున్నానమ్మ నీ కొడుక్కి ఏమీ కాదు అని రక్తదానం చేసి వెళ్లిపోయాడని తెలిపారు. ఆపద సమయంలో అతను ఎవరో కూడా తెలియకుండా రక్తం ఇచ్చి వెళ్ళిపోయాడని అతను ఆరోజు చేసిన రక్తదానానికి ఈరోజు తాను ప్రాణాలతో మిగిలానని తెలిపారు. అదే స్ఫూర్తితో తాను కూడా ఎంతోమంది ప్రాణాపాస్థితిలో ఉన్నవారికి సాయం చేయాలనే ఉద్దేశంతో ఈ మెగా రక్తదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని దానాల్లో కన్న అన్నదానం గొప్పదంటారు. కానీ నేటి సమాజంలో అన్ని దానాల్లో కంటే రక్తదానం గొప్పదని. ఈ రక్తదానం ద్వారా ఒకరి ప్రాణాలను కాపాడిన వారమవుతామన్నారు. కావున ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఆర్ఆర్ రాజు, పాస్టర్ లాజరస్, బ్యూలా క్లాత్ స్టోర్ యజమాని గంజాయి శీను, గ్రామ పెద్దలు నరుకుల్లా అప్పాజీ, రాయి రాజా, మాజీ సర్పంచ్ పద్దం వినోద్, నల్లమోతు రమణ, గంగాధర్ కిషోర్, టెక్నీషియన్స్ శ్రీకాంత్, వాసు, అనిల్ కుమార్, కొమరం భీమ్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బంది కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు

**- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనాల నియమావళి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, కళ్యాణ వేడుకల నిర్వహించు మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టారులో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు చెప్పారు. భక్తులు ఒక సెక్టార్ నుంచి ఒక సెక్టార్ కు వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆమె చెప్పారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రతి సెక్టార్లో కూలర్లు ఏర్పాటు చేయాలని, భక్తుల వసతి (లాడ్జి) లను ఆన్లైన్ బుక్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని, ఇప్పటి వరకు 1330 టికెట్లు విక్రయించి నట్లు చెప్పారు. మహొత్సవ విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు. మహొత్సవాల రోజుల్లో మాంసం, మద్యం విక్రయాలను నిలిపి వేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సెక్టార్లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని డిపిఓ కు సూచించారు. పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించి, ప్రతి జోనుకు ఒక ఎంపీవో తో పాటు నలుగురు కార్యదర్శులు నియమించినట్లు ఆయన చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 08743-232444 నంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మంచినీటి సరఫరాకు పట్టణంలో 200 మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికలు బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. స్వామివారు కళ్యాణ మండపానికి వచ్చేటపుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచల భద్రత ఏర్పాటు చేయాలని పోలీసులు అధికారులకు సూచించారు. భక్తుల సౌకర్యార్థం తలంబ్రాలు పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా 60 కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. భద్రాచలం విచ్చేసిన ప్రతి భక్తునికి తలంబ్రాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన దేవస్థానం అధికారులకు సూచించారు. భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన భద్రాచలం ఆర్డీవో ను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ తలంబ్రాలు గోడ పత్రికను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్,ఐ టీ డి ఏ పి ఓ ప్రతిక్ జైన్,ఏఎస్పీ పరితోష్ పంకజ్,డి ఆర్ డి ఓ విద్యచందన,దేవస్థానం ఈవో రమాదేవి, డిఆర్ఓ రవీంద్రనాథ్, ఆర్డిఓలు మధు, దామోదర్ రావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ - ఛత్తిష్ ఘడ్ సరిహద్దుల్లో భారీ ఎన్కౌంటర్...

**- వివరాలు వెల్లడించిన బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేందర్ యాదవ్**

చర్ల ,సూర్య (మేజర్ న్యూస్ )- తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దుల్లోని పూజారి కంకేర్ లోని కర్రిగుట్ట అడవుల్లో శనివారం గ్రేహౌండ్స్ దళాలు మరియు చతిస్గడ్ పోలీసులు సంయుక్తంగా నక్సల్స్ కు వ్యతిరేకంగా నిర్వహించిన ఈ ఆపరేషన్ లో ముగ్గురు నక్సలైట్లు చనిపోయారని, బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేందర్ యాదవ్ తెలిపారు ఈ ఎన్కౌంటర్లో ఇప్పటివరకు ముగ్గురు హతమైనట్లు,వారి వద్ద నుండి ఒక ఎల్ఎంజీ, మరియు ఒక ఏకే 47 తో సహా అనేక ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయని బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. మావోయిస్టుల కదలికలపై పక్కా సమాచారంతో గ్రేహౌండ్ దళాలు మరియు చతిస్గడ్ పోలీసులు కూంబింగ్ చేపట్టగా.. భద్రతా బలగాల రాకను పసిగట్టి మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. భద్రతా బలగాలు ఎదురు కాల్పులు జరపడంతో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారని వెల్లడించారు. మిగతా మావోయిస్టుల కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. కాగా, మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టుల డంప్ లో భారీగా మందుగుండు సామగ్రి, ఆయుధాలను గుర్తించామని



## మరో పోలీసు ఉద్యోగాన్ని వరించిన ఆ కుటుంబం



ఇటీవల విడుదల చేసిన పోలీసు ఉద్యోగాల నియామకాలలో ఆ కుటుంబానికి చెందిన మూడవ కుమారుడు కేసుపాక రఘురామ్ కు పోలీస్ శాఖ లో ఫైర్ కానిస్టేబుల్ ఉద్యోగం వరించింది.. ఈ క్రమం లో చిన్న కుమారుడికి సైతం పోలీస్ శాఖలో ఉద్యోగం రావడంతో ఆ కుటుంబంతో పాటు కాలనీవాసులలో ఆనందం వెల్లివిరుస్తోంది...

వివరాల్లోకి వెళ్ళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రం లోని అంబేద్కర్ కాలనీకి చెందిన కేసుపాక నాగేశ్వ రరావు, రాజ్యలక్ష్మి దంపతులకు ముగ్గురు కుమారులు... నిరుపేద కుటుంబానికి చెందిన తమ కుమారులను ఎంతో కష్టపడి చదివించారు... తల్లిదం డ్రులు కష్టపడడాన్ని కళ్ళారా చూసిన ఆ కుమారులు చదువులపై ప్రత్యేక శ్రద్ధను కనపరిచి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడమే ప్రధాన లక్ష్యంగా అటువైపుగా అడుగులు వేశారు.. వారి కష్టానికి తగ్గట్టుగా.... వారి శ్రమకు ప్రతి ఫలంగా... ముగ్గురు అన్న దమ్ములు కేసుపాక భాస్కరరావు, కేసుపాక ప్రసాద్ రావు, కేసుపాక రఘురామ్ కూడా పోలీసు శాఖలోనే ఉద్యోగాలు లభించడం విశేషం.

### -అన్న లక్ష్యం వైపు.. తమ్ముళ్ల అడుగులు..

కేసుపాక నాగేశ్వరరావు రాజ్యలక్ష్మి దంపతుల మొదటి కుమారుడు కేసుపాక భాస్కరరావు ఎంతో కష్టపడి చదివి పోలీస్ శాఖలో ఏఆర్ కానిస్టేబుల్ గా ఉద్యోగాన్ని సాధించి కొత్తగూడెంలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో తన ఇద్దరు తమ్ముళ్లు కూడా పోలీసు ఉద్యో గాల వైపు అడుగులు వేసే విధంగా భాస్కరరావు తన గురిని..లక్ష్యాన్ని...వివరించడంతో అన్నయ్య లక్ష్యం వైపు ఇద్దరు తమ్ముళ్లు పోలీసు ఉద్యోగాల ప్రయత్నాలలోనే కొనసాగుతూ వచ్చారు. ఈ క్రమంలో కేసుపాక ప్రసాదరావు సిఐఎస్ఎఫ్ ఫైర్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించి ఒరిస్సాలో పనిచేస్తున్నారు.. ఈ క్రమంలో మూడవ కుమారుడైన కేసుపాక రఘురామ్ కూడా పోలీస్ శాఖల ఉద్యోగుల నియామకల్లో ఉద్యోగ ప్రయత్నాలు చేసి ఫైర్ కానిస్టేబుల్ గా విడుదలైన ఫలితాలలో ఉద్యోగాన్ని సాధించాడు.. ఇదిలా ఉండగా తన మేనమామ తోకల రాజా రామ్ ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించటంతో అదే స్ఫూర్తితో.. లక్ష్యంతో.. తాము కూడా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలనే ప్రయత్నాలు చేసినట్లు వారు పేర్కొన్నారు.

### -ఘనంగా సన్మానించిన కాలనీవాసులు:

ఒకే కుటుంబాన్ని చెందిన ముగ్గురు అన్నదమ్ములకు పోలీస్ శాఖలో ఉద్యోగాలు లభించడంతో ఆ కుటుంబాన్ని అంబేద్కర్ కాలనీ వాసులు ఘనంగా సన్మానించి, సత్కరించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కేసుపాక నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి దంపతులను ఘనంగా శాలువాలతో సన్మానించి సత్కరించారు. అదేవిధంగా కేసుపాక భాస్కరరావు, కేసుపాక రఘురామ్ లను కూడా కాలనీవాసులు శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

### -ఎస్ఐ ఉద్యోగాన్ని సాధించడమే ప్రధాన లక్ష్యం:

ఎస్సై ఉద్యోగాలు సాధించుటనే ప్రధాన లక్ష్యంగా ఉన్నానని కేసుపాక రఘురామ్ తెలిపారు. ఫైర్ కాని స్టేబుల్ ఎంపికైన కేసుపాక రఘురామ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాల్లో పనిచేయాలని చిన్ననాటి కల నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. తన అన్నయ్యలు భాస్కర రావు, ప్రసాదరావుల మాదిరిగానే తను కూడా పోలీస్ శాఖ ఉద్యోగాన్ని సాధించాలని లక్ష్యంతో ప్రయత్నించినట్లు ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ కాలనీలో ముగ్గురు అన్నా తమ్ముళ్లను ఆదర్శవంతంగా తీసుకోని కష్టపడి చదివి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ప్రణాళికలు రచించుకుంటున్నారు.

## మందలపల్లి లో ఘోర రోడ్డు ప్రమాదం..

ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి చెందిన చీపు బాలకృష్ణ, భార్య లక్ష్మి, కూతుళ్లు శరణ్య, శ్వానిక ద్విచక్ర వాహనం పై ఎన్టీఆర్ జిల్లా విసన్నపేట నుంచి అశ్వారావుపేట వైపు కోళ్లఫారం లో పనిచేయడనికి వెళుతుండగా మందలపల్లి సమీపంలోని అవీవ్ నర్సరీ సమీపంలో వెనుకనుండి బాలకృష్ణ వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది ద్విచక్ర వాహనం నుండి నలుగురు కిందపడిపోగా వెనుకనుంచి వస్తున్నా లారీ తల్లి లక్ష్మి (35)కూతుళ్లు శరణ్య (8)శాన్విక (6)ముగ్గురిపైకి ఎక్కి వెళ్లగా ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు బాలకృష్ణ కు హెల్మెట్ ఉండడంతో ప్రాణ అపాయం తప్పి తీవ్ర గాయలు అయ్యాయి 108 ద్వారా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందుస్తున్నారు.. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక పోలీసులు కేసు ను నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైతును ఏడిపించిన ప్రభుత్వం ఎక్కువ కాలం నిలవదు

**- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి**

**- కాంగ్రెస్ పాలనలో రైతులకు కరెంటు, నీళ్లు లేవు... కన్నీళ్లే మిగిలాయి**

**- నిరసన గళం లో నియోజకవర్గ ఇంచార్జి బానోత్ హరిప్రియ**






ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–రైతు ఏడ్చిన ప్రభుత్వం ఎక్కువకాలం నిలవదని ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు, పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ హరిప్రియ నాయక్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు స్థానిక జగదాంబ సెంటర్లో నిర్వహించిన నిరసన గళం దీక్షా శిబిరంలో ఆమె మాట్లాడారు. రైతుల పక్షాన పోరాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలనీ డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరిధ్యానం పంటకు రూ. 500 బోనస్, వ్యవసాయ కూలీలకు రూ.12000, ఎండిన పంటకు ఎకరాకు రూ.25000 వెంటనే చెల్లించి కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రాజెక్టులలో నీళ్లు ఉన్న రైతుల పంటలకు నీళ్లు ఇవ్వకుండా రైతులను ఏడిపిస్తున్నారని, పంటలు ఎండిపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ, చనిపోయిన రైతులకు నష్ట పరిహారం తో పాటు, వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ వ్యవస్థాపకులు దిండిగాల రాజేందర్, మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలు, ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను, రైతులను వేధిస్తున్నారని దుయ్యబట్టారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నీరు లేక ఎండిన పంటలకు నష్టపరిహారం క్వింటాలకు రూ.500 బోనస్ తో పాటుగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 9 తర్వాత అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తామని నమ్మించి అధికారంలోకి వచ్చి రైతులను రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అన్నారు. కేసీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు రైతులకు రైతుబంధు ఏనాడు కూడా ఆగింది లేదని, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు కింద రూ.15000, రైతు కూలీలకు రూ.12,000, కౌలు రైతులకు రూ. 15000 ఇస్తామని చెప్పి ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో తప్పకుండా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా నాయకులు, తెలంగాణ ఉద్యమ నేత సిలివేరి సత్యనారాయణ, దేవి లాల్ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మర వరప్రసాద్, బయ్యారం మండల అధ్యక్షుడు, తాత గణేష్, గార్ల మండల అధ్యక్షుడు, గంగావత లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి పొనుగంటి రాధాకృష్ణ ,కామేపల్లి మండల నాయకులు మూడు కృష్ణ ప్రసాద్, ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం, 11 వార్డ్ కౌన్సిలర్ జెకే. శ్రీను, 2 వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి, 5 వార్డ్ కౌన్సిలర్ వీణ వాసు, 6వార్డ్ కౌన్సిలర్ తోట లలిత శారద,7 వార్డు కౌన్సిలర్ సామల మాధవి.12వ వార్డు కౌన్సిలర్ సిలివేరి అనిత.14వార్డు కౌన్సిలర్ సంద బిందు, 15 వార్డ్ కౌన్సిలర్ చీమల సుజాత, 18 వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి కిరణ్, 24వార్డు కౌన్సిలర్ వాంగుడోత్ తార, టౌన్ కమిటీ ఎర్రబెల్లి కృష్ణయ్య. పివి కృష్ణారావు.లాల్ సింగ్.జబ్బార్.అబ్దుల్ నబీ, వసంత్ రావు, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, రాచపల్లి శ్రీను, సనా రాజేష్, సర్దార్, పాలడుగు రాజశేఖర్ , రామ్ లాల్ పాసి, ఈదుల ముత్తయ్య, తుంగపల్లి మహేష్, రవికాంత్, చాంద్ పాషా, నీలం రాజశేఖర్, సదరం మహేష్, శ్రీకాంత్, బి ఎస్ ఆర్ ఇల్లందు మండల ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, ఇల్లందు పట్టణ మహిళా కమిటీ గంద్రాతి చంద్రావతి, నారాయణమ్మ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, టేకులపల్లి మండల నాయకులు కిషన్ నాయక్, చీమల సత్యనారాయణ, బానోత్ పూల్ సింగ్, తేజావత్ రవి నాయక్, కుమ్మరి కిరణ్, రాజు వస్త్రం, కామేపల్లి మండల నాయకులు కన్నమాల రాంబాబు, ఆదూరి ప్రసాద్, కొనకాంచి శంకర్,మంచాల వెంకన్న.కల్తీ పాపారావు, కల్తీ రాంప్రసాద్, ముప్పాలా రాము, గండమల రమేష్, ఎన్నామల కృష్ణ, బుయ్యని వినయ్ చందు, బిఆర్ఎస్ సోషల్ మీడియా కామేపల్లి,గార్ల మండల నాయకులు, గాజుల గణేష్, మీగడ శ్రీనివాస్, తంగిశెట్టి ప్రభాకర్,రాంబాబు, ఉమామహేష్ గౌడ్, బాలు, ఇల్లందు మండల నాయకులు. లక్ష్మీ నరసయ్య, కుమార్, రాందాస్, బయ్యారం మండల నాయకులు,ఏనుగుల ఐలయ్య, బానోత్ శీను.,కె వెంకన్న, రైతులు. పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**–టిఆర్ఎస్ లో చేరిన బి.ఎస్.పి నాయకుడు శ్రీనివాస్**

తెలంగాణ ఉద్యమ నేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు విధానాలకు ఆకర్షితులై బహుజన సమాజ్ పార్టీ జిల్లా నేత బి. శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరిప్రియ శ్రీనివాస్ కు పార్టీ ఆహ్వానించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ నేత అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీలో సందర్భంగా తాము కూడా టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు. ఆయనతోపాటు మరో నలుగురు బి.ఎస్.పి కార్యకర్తలు పార్టీలో చేరారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–ప్రజాస్వామ్యం సజావుగా సాగాలంటే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అడిషనల్ డిఆర్ డిఓ ఏం రంగారావు అన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో శనివారం ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని ఐకెపి, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రంగవల్లిలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ డిఆర్డిఓ పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరు జాబితాలు పేరు నమోదు చేయించుకోవాలని, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. 80 సంవత్సరాలు నిండిన వృద్ధులు, నడవలేని దివ్యాంగులు దరఖాస్తు చేసుకుంటే వారి ఇంటి వద్దనే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసి వంద శాతం నమోదయ్యేల సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఆర్ ప్రదీప్, ఐకెపి ఎపిఎం రామభద్రయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈ గంగాజలం, పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాదర్ మీయా, అంగన్వాడి టీచర్లు శివ కుమారి పార్వతి లావణ్య వివోఏలు కుమారి కృష్ణవేణి, ఎస్ఎచ్జి సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పరశురాం పరివార్ హిందూ సంస్థ ఆధ్వర్యంలో దేవస్థానం ఈవో కి వినతి

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్):– పరశురా%శీ%, పరివార్ హిందూ సంస్థ ఆధ్వర్యంలో భద్రాద్రి రాములోరి కళ్యాణం టిక్కెట్ రేట్లను తగ్గించి సామాన్యులకు అందుబాటులో ఉంచాలని, రామయ్య కళ్యాణం కు సంబంధించిన గోడ కరపత్రాలను అధిక సంఖ్యలో ముద్రించి వాడవాడలా అంటించి బహుళ ప్రచారం నాకు శ్రీకారం చుట్టాలని, గుడి చుట్టూ ప్రక్కల మంచి నీటి సౌకర్యం మెరుగు పరచాలని, భద్రాచలం భక్తులకు 100/– రూ క్యూ లైన్ ఏలా ఏర్పాటు చేశారో, చుట్టూ పరిసర ప్రాంతాల మండలాల భక్తులకు కూడా అవకాశం కల్పించాలని, గోదావరి లో షాంపులు, సబ్బుల వాడకం బాగా పెరిగిందని, చాలా ఇబ్బంది కరంగా ఉన్నందున ఆ విషయం కూడా ఆలోచన చెయ్యాలని, మన ఏరియా లో హిందూ సంస్థలు చేస్తున్న సేవలను గుర్తించాలని పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ భద్రాచలం దేవస్థానం ఈవో ఎల్ రమాదేవికి ఓ మెమోరండం అందజేశారు. పరశురాం పరివార్ హిందూ సంస్థ వారు అందించిన మెమోరండానికి సానుకూలంగా స్పందించి పరిధిలో ఉన్న సమస్యల ను తప్పకుండా పరిష్కరిస్తామని, ఆలయ ఈవో హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సాయి కిరణ్, ప్రదాన కార్యదర్శి కరకు ప్రసాద్, భద్రాచలం భాద్యులు శ్రీను, యోగనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం..

**-పూర్వ విద్యార్థులు- మాజీ ప్రధానోపాధ్యాయులకు సన్మానం.**

**-విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి.**

**-మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ..**





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు ఉండేటి ఆనందకుమార్ ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు, పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలు మెండుగా ఉన్నాయన్నారు. అనంతరం 1968– 69 కు చెందిన పదవ తరగతి విద్యార్థులు వనమా గాంధీ, రంగినేని సుబ్బారావు, పోల్కంపల్లి భద్రరావు లను విద్యార్థి విభాగంలో ఘనంగా సన్మానించారు. పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు పెంద్యం వెంకట్రామయ్య ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. వివిధ రంగాల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని- విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దోపిడీ ఆగడాలను అరికట్టాలి

**-పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారాలు...**
**-ప్రజల వద్ద వ్యాపారస్తులు అధిక వడ్డీలు గుంజుతున్న వైనం.**
**-సిపిఐ ఎంఎల్ మాస్ -లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్**




భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–భద్రాచలం పట్టణ కేంద్రంలోఉన్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు... శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతమైన వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం భద్రాచలం మండలాల్లో ప్రైవేటు వ్యాపారస్తుల ఆగడాలు రోజురోజుకీ మితిమీరుతున్నాయని అన్నారు. పట్టణ స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ఈ వడ్డీదంతా కొనసాగుతుందని అన్నారు. పేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని వారి రక్తాన్ని ఫైనాన్స్ వ్యాపారులు జలగల పీలుస్తున్నారని అన్నారు. చిరు వ్యాపారస్తులైన తోపుడు బండ్ల చాటు చికెన్ చిల్లర దుకాణాలు ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగులనే లక్ష్యంగా చేసుకొని ఈ వ్యాపారం కొనసాగుతుందనీ అన్నారు.. తమ వద్దకు అప్పుకు వచ్చేవారి అవసరాలను బట్టి ఒక్కొక్కరికి ఒక్కొక్కలా వడ్డీ వసూలు చేస్తున్నారనీ ,చిరు వ్యాపారస్తులు తోపుడుబండ్ల నిర్వాహకులు ఏరోజుకారోజు జరిగే వ్యాపారం మీద ఆధారపడి జీవిస్తుంటారు.. పెట్టుబడుల కోసం డైలీ ఫైనాన్స్ వారిని ఆశ్రయిస్తూ ఉంటారు ..ఉదయం 900 ఇస్తే సాయంత్రానికి 1000 రూపాయలు వసూలు చేస్తున్నారు అంటే రోజుకి ఒక్కొక్కరిపై 100 రూపాయలు వసూలు చేస్తున్నారు.. వెయ్యి రూపాయలు ఇచ్చి 12000 వసూలు చేస్తున్నారు. పది రూపాయల వడ్డీ వసూలు చేస్తున్నారు.. ఈ దందా ఏ స్థాయిలో జరుగుతుందనేది అర్థమవుతుంది సకాలంలో వడ్డీ అప్పు కట్టకపోతే వారి ఇంటిని భూమిని వాహనాలను తనకా పెట్టుకుంటున్నారు .. ఈ వ్యాపారం పూర్తిగా చట్ట విరుద్ధమైనటువంటిది అయినప్పటికీ ఇంత జరుగుతున్న అధికారులు ఏమి పట్టనట్టు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు ఆయన ఆరోపించారు... అమాయక గిరిజనులు పేద కుటుంబాల అవసరాలను ఆసరా చేసుకుని వారి నుండి అధిక మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తూ కోట్ల రూపాయలు దోసుకుంటున్నారని ఆయన అన్నారు.. భద్రాచలం ఏజెన్సీ ఐదవ షెడ్యూల్ ఏరియాలో నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు వ్యక్తులు ఫైనాన్స్ వ్యాపారాలు చేస్తుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.. అధికారులు వెంటనే స్పందించి ఫైనాన్సు వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు .. దోపిడికి పాల్పడుతున్న ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారస్తుల దోపిడీ దారులపై అధికారులు చర్యలు తీసుకోకపోతే కచ్చితంగా బాధిత ప్రజల తరఫున పోరాటం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు దాసరి సాయన్న కొండ కౌశిక్ చన్నం మోహన్ రాజు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– తమ ఇళ్లపై బీజేపీ జెండాను ఎగరవేసిన నాయకులు**





చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–భారతీయ జనతా పార్టీ (బిజెపి) 44 ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శనివారం చంద్రుగొండ మండల వ్యాప్తంగా బిజెపి నాయకులు ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం తమ ఇళ్లపై బీజేపీ జెండాలను ఆ పార్టీ నాయకులు ఎగరవేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి బాటలో ముందుకు పోతుందన్నారు. గత గడిచిన 10 ఏళ్లలో దేశంలో ఎప్పుడూ జరిగినటువంటి అభివృద్ధి జరిగిందన్నారు. కులం మతం ప్రాంతం అనే భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా మూడోసారి ముచ్చటగా ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నల్లమోతు రఘుపతిరావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మరకాల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–వేసవి కాలంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని గొల్లపల్లి, సంపత్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఐకెపి మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గాను కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసినట్లు మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి రవీందర్రావు తెలియజేశారు. మండలంలోని రైతులకు అందుబాటులో ఉండేందుకుగాను ఈ రెండు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను స్థానిక వ్యవసాయ అధికారి, మండల పంచాయతీ అధికారి, మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి కొన్ని నియమ నిబంధనలు రైతులు పాటించాలని తెలిపారు. ముఖ్యంగా రైతులు ధాన్యాన్ని కోసిన తర్వాత పూర్తిగా ఆరిన తర్వాత మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఎలాంటి తాలుకాని, మట్టి పేల్లలు కానీ లేకుండా జాగ్రత్తగా చూసుకొని 17 శాతం తేమ ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రానికి ఏ ఈ ఓ సర్టిఫికేషన్ చేసిన తర్వాత టోకెన్ తీసుకొని కొనుగోలు కేంద్రం వారిని సంప్రదించాలని తెలియజేశారు. కొనుగోలు కేంద్రం వారు కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరిచిన తరువాత మాత్రమే కొనుగోలు కేంద్రం వారు జారీచేసిన గన్ని బ్యాగులో మాత్రమే ధాన్యాన్ని నింపి కొలుగోలు కేంద్రానికి తీసుకురావాలని రైతులను కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలు వక్కింటికి రూ. 2203/- లుగా సీ గ్రేడ్ ధాన్యానికి రూ. 2183/- ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు.ఈ సౌకర్యాన్ని రైతులందరూ వినియోగించుకొని గ్రామపద్దమైన కొనుగోలుకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గాంధీ, మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఏ ఈ ఓ రెహానా బేగం, మండల ఏపిఎం రవికుమార్, సీసీ నరేష్ సావిత్రి, వివో ఏలు రోజా, సుజాత, కమిటీ సభ్యులు భవాని పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తా

**-భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం**
**-హర్షం ప్రకటించిన దళిత సంఘాలు...**



భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)–భద్రాచలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు హామీ ఇచ్చారు .ఈ క్రమంలో దళిత సంఘాలు హర్షం ప్రకటించాయి.స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం శిధిలావస్థకు చేరిందని, విగ్రహం ఎక్కడ పట్టుకున్న పెచ్చులు పెచ్చులుగా ఊడిపోతూ, చెయ్యి భాగం విరిగిపోయి ఉండడం తనను కలసి వేసిందని ,మనోవేదనకు గురి చేసిందని అన్నారు. భద్రాచలం శాసనసభ్యుడిగా నా వంతు బాధ్యతగా అతి త్వరలోనే భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణ ప్రజల తరఫున, దళిత సమాజం పక్షాన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలిపారు..అలాగే మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు, దళిత సంఘాల నాయకులు ముద్దా పిచ్చయ్య, అలవాల రాజా పెరియార్, గురజాల వెంకటేశ్వర్లు, ఏవి రావు, కొమ్మగిరి వెంకటేశ్వర్లు,గడ్డం సుధాకరరావు, ఇసంపల్లి ముత్యం తదితరులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలియజేశారు.

## ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని గ్రామాల్లో ప్రచారం



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్న ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో టేకులపల్లి మండలంలోని వాడవాడలో మహిళా సమాఖ్య సభ్యులు, అంగన్వాడి టీచర్ల సమన్వయంతో శనివారం రంగోలి ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓటర్ల ఆకర్షించుకునేందుకు వాడవాడలో రంగు రంగులతో ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించి ఈ విధంగా సభ్యులు ముగ్గులను వేసి పాటలను పాడి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక ఏపిఎం రవికుమార్, ఎంపీడీవో జి. రవీందర్రావు మండల పంచాయతీ అధికారి గాంధీ, సెర్ఫ్ సిబ్బంది, ఐసిడిఎస్ సిడిపిఓ తారతో పాటు, టీచర్లు, వివోఏలు, గ్రామ సంఘాల సభ్యులు, పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.



## ఓటరు నమోదు ఓటుహక్కు వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం తేవాలి

### జిల్లా ఎన్నికల అధికారి వి.పి గౌతమ్

**ఖమ్మం,(సూర్య బ్యూరో):**

ఓటరుగా నమోదు, ఓటుహక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్వీప్ కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటుహక్కు అర్హతగల ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటుహక్కు పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తేవాలని అన్నారు. ఫ్లెక్సీలు, హెూర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, స్వచ్ఛతా ఆటోలు, శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం చేయాలన్నారు. కళాశాలల్లో అడ్మిషన్లు పొందిన 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చూడాలన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. నియోజకవర్గ ప్రధానకార్యస్థానాల్లో 2కె రన్ లు నిర్వహించి, యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. నేలకొండపల్లి, ఖిల్లా తదితర చారిత్రక స్థలాల్లో స్వీప్ కార్యాచరణ చేయాలన్నారు. పెట్రోల్ బంక్ లు, పోస్టాఫీసులు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్, పెద్ద వాణిజ్య సముదాయాల్లో సి-విజిల్, ఓటర్ హెల్ప్ లైన్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రచార స్టాండీలు, ఫ్లెక్సీలు ఏర్పాటుచేయాలన్నారు. ప్రచార సంబంధ బ్యాడ్జీలు, టూ వీలర్ స్టిక్కర్ల రూపొందించి అందజేయాలన్నారు. హైస్కూలు, కళాశాలల్లో మాక్ పోల్ చేపట్టి, అవగాహన కల్పించాలన్నారు. క్విజ్ తదితర కాంపిటీషన్లు నిర్వహించాలని, ప్రతి ఉత్సవాల్లో ఓటు శీర్షికను చేర్చాలన్నారు. సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటుచేయాలన్నారు. సి-విజిల్ డౌన్లోడ్ చేయించాలని, ఇదివరకే డౌన్లోడ్ చేసుకున్న వారి మొబైళ్లలో సి-విజిల్ యాప్ ఉన్నది లేనిది పరిశీలించాలని అన్నారు. ఎల్ఇడి వాహనాలు, మెస్సేజ్ బ్లాకుల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. పట్టణాల్లో వాల్ పెయింట్స్ చేపట్టటాలన్నారు. విద్యార్థులచే ఇట్టి పెయింటింగ్ వేయించాలన్నారు. గ్రానైట్, రైస్ మిల్లర్లు, వర్కర్లు, ఎస్ హెచ్ జి మహిళలతో ఓటర్ అవగాహన ఫోరమ్ సమావేశాలు చేపట్టాలన్నారు. ఎన్ఎస్ఎస్ లను ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. వచ్చే రెండు వారాలు పూర్తిగా స్వీప్ కార్యాచరణ పై దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. అర్హతగల ప్రతి ఒక్కరూ ఓటుహక్కు పొందేలా, ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చైతన్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఓ హరికిషన్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్ కుమార్, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, ఆర్సీఓ లు ప్రత్యూష, అరుణకుమారి, సిఎంఓ రాజశేఖర్, మునిసిపల్ కమిషనర్లు వేణు, షఫీయుల్లా, రవి బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## త్రాగునీటి సమస్యలకు ఇక తావు లేదు





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఉభయ ఖమ్మం జిల్లాల త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేక అధికారి, ప్రభుత్వ కార్యదర్శి కె.సురేంద్ర మోహన్ తెలిపారు. శుక్రవారం పాలేరు జలాశయంలో నీటి నిల్వను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సాగర్ జలాలతో నేటి మధ్యాహ్నం వరకు పాలేరు జలాశయం నీటి స్థాయి 11 అడుగులకు చేరిందని, ఇప్పటి వరకు పాయింట్ 5 టి.ఎం.సీ నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. మరో పాయింట్ 5 టి.ఎం.సి నీటి విడుదలకు సంప్రదింపులు జరిపి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. త్రాగునీటి అవసరాల మేరకు కొరత ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ కలెక్టర్స్ మయాంక్ సింగ్, యూవరాజ్, ఇరిగేషన్ సి.ఇ. విద్యాసాగర్, మిషన్ భగీరథ సి.ఇ.శ్రీనివాస్, ఆర్డిఓ జి.గణేష్, ఇరిగేషన్, మిషన్ భగీరథ ఇ.ఇ.లు మంగళంపూడి వెంకటేశ్వర్లు, అనన్య, పుష్పలత, వాణిశ్రీ, తహసీల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జన జాతర సభకు సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 6, సూర్య న్యూస్**

తుక్కుగూడలో జరుగు తెలంగాణ జన జాతర సభకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం బస్సులు,కార్‌లల్లో భారీసంఖ్యలో తరలివెళ్లారు.

## ఫ్రెండ్స్ సర్కిల్ చలివేంద్రం ఏర్పాటు



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 6, సూర్య న్యూస్**

23ఏళ్లుగా నిర్విరామంగా ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రం అభినందనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త మోరిశెట్టి సాంబశివగుప్తా అన్నారు. స్థానిక జీవీ మాల్ ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రం శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాటసారులకు వేసవి లో దాహార్తి తీర్చేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకులను ప్రతిఒక్కరూ అభినందించారు. కార్యక్రమంలో జీవీ మాల్ మేనేజర్ భాస్కర్, నిర్వహకులు ఎస్కే.బాబూ, ఎస్కే సుభానీ, సయ్యద్ గౌస్, గడ్డం శ్రీనివాస్, మిద్దే శ్రీను, కృష్ణారెడ్డి, రంజిత్ పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 6)మండల బిజెపి నాయకులు తురక నారాయణ,కల్తీ రాంప్రసాద్ ల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల కేంద్రమైన సింగరేణి తో పాటు మండలంలోని అన్ని బూతులలో నిర్వహించారు.సింగరేణి గ్రామంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం భారతీయ జనతా పార్టీ 44 సంవత్సరాలుగా పనిచేస్తుందన్నారు. పార్టీ పిలుపుమేరకు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి మండలంలోని బూత్ లలో సహపంక్తి అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తురక కోటేశ్వరరావు, ఈసం భాస్కర్,చీమల శీను,దనసరి శ్రీను గారు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో బోదులబండ విద్యార్థికి చోటు




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బోదులబండ కు చెందిన విద్యార్థి కి చోటు దక్కింది. గ్రామానికి చెందిన కలకోట నవీన కుమార్ కుమారుడు రాజేష్ కుమార్ హైద్రాబాద్ లో 7 వ తరగతి చదువుతున్నారు.కాగా మార్చి 12 న హైద్రాబాద్ లో జరిగిన రుబిక్స్ క్యూబ్ పోటీ లో దేశ స్థాయిలో 39:3 సెకన్ లో సెట్ చేశారు. దీంతో ఇండియా బుక్ ఆఫ్ లో రికార్డ్స్ లో చోటు దక్కింది.శనివారం విద్యార్థికి బుక్ తో పాటు సర్టిఫికెట్ ను అందించారు.గతంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కూడ చోటు సాధించారు.ఈ సందర్భంగా గ్రామంలో పలువురు విద్యార్థి రాజేష్ కుమార్ ను పలువురు అభినందించారు.

### గ్రేస్ జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం



**వైరాసూర్య రూరల్ న్యూస్:**

స్థానిక మండల పరిధిలో గల పాలడుగు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు శనివారం పాస్టర్ మోదుగు వినోద్ కుమార్ సహకారంతో గ్రేస్ జనరల్ హాస్పిటల్ తనికెళ్ల వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 300 వందల మందికి వైద్య పరీక్షల నిర్వహించి ఉచిత మందులు అందించారు.ఈ సందర్భంగా స్థానిక గ్రామ నాయకులు విశ్రాంత ఉపాధ్యాయులు వనమా చిన్న సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ పల్లె ప్రాంతాలు కావడంతో ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. కొద్దిసేపు అక్కడే కూర్చుని ప్రజలకు పరీక్షలు చేసే తీరును పరిశీలించారు.అనంతరం గ్రేస్ జనరల్ హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు.అందరికీ అందుబాటులో గ్రేస్ హాస్పిటల్ హర్షనీయమని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

### చలికాని సావిత్రమ్మ మృతికి సంతాపం తెలిపిన సండ్ర



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్:**

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బిఆర్ఎస్ నాయకులు చెలికాని రాజబాబు కుటుంబాన్ని పరామర్శించారు. గత గురువారం చెలికాని రాజబాబు తల్లి సావిత్రమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న సండ్ర వెంకట వీరయ్య చెలికాని రాజబాబు కుటుంబ సభ్యుల్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్:**

సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయిదయానంద్ ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం పిలుపుమేరకు పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఛలో తుక్కుగూడ లో జరుగు తెలంగాణ జన జాతర సభకు భారీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టేకులపల్లి గ్రామం వద్దకు చేరుకొని అక్కడి నుండి తుక్కగూడకు తరలి వెళ్లారు.

## యూనివర్సిటీ స్థాయి ర్యాంకులలో ప్రతిభ విద్యార్థులు


కల్లూరు ఏప్రిల్ 6 (సూర్య న్యూస్)



కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఒకటి, మూడు, ఐదు సెమిస్టర్ ఫలితాలలో ప్రతిభ డిగ్రీ కళాశాల కల్లూరు విద్యార్థినీ విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీ ర్యాంకులు సాధించి విజయ ప్రభంజనం సృష్టించినారు. డిగ్రీ తృతీయ ఇయర్ బీఎస్సీ బిజెడ్సి 5వ సెమిస్టర్ లో పి. లావణ్య 9.34/10, వి శ్రావ్య 9.17/10 ఎస్.కె ఫర్హాన 9.15/10 యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు సాధించారు. తృతీయ సంవత్సరం బి ఎస్ సి ఎం సి సి ఎస్ లో కే. కల్పన 8.19/10 ఎం. ప్రసన్న జ్యోతి 8.10/10 కె.నాగమల్లేశ్వరి 8.05/10, తృతీయ సంవత్సరం బీకాం పి. ప్రజ్ఞ తేజ 8.58/10 ఎం. ప్రియాంక 8.24/10, ద్వితీయ సంవత్సరం మూడవ సెమిస్టర్ బీఎస్సీ బిజెడ్ సి ఎం. గౌతమి 8.16/10, బీఎస్సీ ఎం సి సిఎస్ మూడవ సెమిస్టర్ ఆర్. ఉమారాణి 8.42/10, బిఏ మూడవ సెమిస్టర్ ఎండి. అఫ్రా 8. 44 /10 , ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టర్ బీకాం వి. ఉమాధనలక్ష్మి 8.23/10, ఎంసిసిఎస్ మొదటి సెమిస్టర్ జె.అఖిల 8.56/10 మార్కులు సాధించినారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను మరియు వారి యొక్క తల్లిదండ్రులను ప్రతిభ విద్యాసంస్థల సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ లక్కినేని రఘు, ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్ ,ప్రతిభ డిగ్రీ కళాశాల - జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి నాగేశ్వరరావు ,ఆర్. ప్రసాద్ రావు మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందించినారు.

## చోరీకి గురైన పెనుబల్లి ముత్యాలమ్మ గుడి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్



పెనుబల్లి ముత్యాలమ్మ తల్లి గుడిలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామ శివారులో కొలువైయున్న ముత్యాలమ్మ తల్లి గుడిలోకి శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి గుడికి అమర్చిన మెస్ తాళాలు, అమ్మవారి గర్భగుడి తాళాలు విరగగొట్టి సీసీ కెమెరాలు ధ్వంసం చేసి భక్తులు కానుకలు సమర్పించే రెండు హుండీలను, బీరువాను, లాకర్లను పగలగొట్టి హిందీలోని నగదు, బీరువాలోని విలువైన పట్టు వస్త్రాలు చోరీకి పాల్పడ్డారు. గత కొన్ని నెలలుగా హుండీలను తెరవ లేదని భారీ మొత్తంలోనే అపహరణకు గురై ఉంటుందని ఆలయ కమిటీ పెద్దలు అనుమానం వ్యక్తం చేశారు. గతంలో కూడా ముత్యాలమ్మ గుడిలో నాలుగు పర్యాయాలు దుండగులు చోరీకి పాల్పడి హుండీలో నగదు, విలువైన వస్తువులను దొంగిలించారని ఆలయ పూజారి తెలియ చేశారు. ఈ ఘటనపై వియ్యం బంజర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ కే. వెంకటేష్ విచారణ చేపట్టారు.

## నేడు కామిశెట్టి కళ్యాణ మండపంలో రక్త దానం శిబిరం

**రక్త దానం చేయండి..! ప్రాణదాతలు కాండీ...!!**

**మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత**

వైరాసూర్యమేజర్ న్యూస్:-

మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేడు ఏప్రిల్ 7వ తేదీ ఆదివారం రోజున తలసేమియా పిల్లల సహాయం కోరకు స్థానిక కామిశెట్టి కళ్యాణ మండపం నందు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహిస్తున్నామని మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మోహన్ రావు తెలిపారు. శనివారం గుడిమెట్ల రజిత మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు బ్రతికి ఉన్నంతకాలం ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవలసి ఉంటుందని, ప్రస్తుత ఎండాకాలం సీజన్ లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వలన పిల్లలు రక్తం దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారని, కొంతమంది చిన్నారులు చనిపోతున్నారని, ఒకరు రక్తదానం చేయడం




వలన తలసేమియా చిన్నారులకు 20 రోజుల జీవితాన్ని ప్రసాదించిన వారు అవుతారని, మనం చేసే రక్తదానం చిన్న పిల్లల ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు మానవతా హృదయంతో స్పందించి రక్తదానం చేసి చిన్నారుల జీవితాల్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు సెల్ నెంబర్ 8309633034 సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి నిఘాతో పరిరక్షణ చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

ఖమ్మం, (సూర్య బ్యూరో):

ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, నిఘాతో పరిరక్షణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల గుర్తింపు చేసి, అట్టి వాటిపై భూ రక్షణా బృందాలు తీసుకున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఖాళీ స్థలాల్లో క్రమబద్ధీకరణ జీవో 59 లో చేసుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురయిన చోట వెంటనే స్థలాలు స్వాధీనం చేసుకొని, ఫెన్సింగ్, సిసి కెమెరాల ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బృందాలు క్షేత్ర పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. బృందాలు క్రియాశీలకంగా పనిచేయాలని, ప్రతి ప్రభుత్వ స్థలం పరిరక్షణ చేయాలని అన్నారు. సర్వే నెంబర్ 37 లో స్వాతంత్ర్య సమరయోధులు, ఎక్స్ సర్వీస్ మెన్ లకు కేటాయించిన 439 ప్లాట్లలో ఓపెన్ ప్లాట్లు 267, తాత్కాలిక నిర్మాణాలు 54, శాశ్వత నిర్మాణాలు 11, బేస్ మెంట్ లు 106, పాక్షిక నిర్మాణాలు 1 ఉన్నట్లు, వీటిపై సమగ్ర విచారణ జరిపి, అసైన్డ్ దారులకు చట్టప్రకారం నోటీసులు ఇచ్చి, ఆధారాలతో హాజరుకు తెలుపాలన్నారు. పువ్వాడ ఉదయ్ నగర్ లో ఖాళీ ప్లాట్ల విషయమై చర్యలు చేపట్టాలన్నారు. టేకులపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో 33 ఇండ్లకు తాళాలు, 20 ఇండ్లు అద్దెకు, ఒక ఇల్లు అమ్మడం జరిగిందని, వీటిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న నిర్మాణాలు గుర్తించి తొలగించాలన్నారు. కోర్టు కేసుల్లో ఉన్న స్థలాల విషయమై ఫాలో అప్ చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ భూముల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, అన్యాక్రాంతం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి పి గౌతమ్**

ఖమ్మం సూర్య బ్యూరో ఏప్రిల్ 6:

మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ కోరారు. శనివారం లకారం టాంక్ బండ్ వద్ద జిల్లా యంత్రాంగంచే ఓటరు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఓటు ఎంతో కీలకమైందని మీరు ఖమ్మం ఎంపీ ని ఎన్నుకుంటే ఎంపీలంతా కలిసి ప్రధానమంత్రిని ఎన్నుకుంటారని పేర్కొన్నారు. దేశాన్ని శాసించే ప్రధాని ఎవరు ప్రభుత్వం ఏది అనేది మీ ఓటు ద్వారానే తెలుస్తుందన్నారు. మన దేశ భద్రత ఎలా ఉండాలి ఫారెన్ పాలసీ ఎలా ఉండాలి అనేది కూడా ప్రధానమంత్రి స్థాయిలో నిర్వహిస్తారు అన్నారు. ప్రతి ఒక్క ఓటు ముఖ్యమే అన్నారు. ఓటు హక్కు ఉన్న వారు తప్పకుండా ఓటర్ లిస్టులో తమ పేరు ఉందో లేదో తెలుసుకోవాలన్నారు. మరో వారం రోజులు కొత్త ఓట్లకు నమోదుకు అవకాశం ఉందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేరిణి తాండవం నృత్యం, ఆర్కెస్ట్రా, మిమిక్రి, సంగీత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ కలెక్టర్స్ మయాంక్ సింగ్, యూవరాజ్, ఆర్డిఓ జి.గణేష్, జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పనా అధికారి కె. శ్రీరామ్, పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు











# కాంగ్రెస్ మోసపూరితమాటలతోఅధికారంలోకివచ్చింది

## రైతులసమస్యలుపరిష్కరించడంలోవిఫలమైంది... ఎంపీ నామా నాగేశ్వరరావు విమర్శ

**వైరాసూర్యమేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిందని రైతాంగ సమస్యల పరిష్కరించడంలో విఫలమైందని ఎంపీ నామా నాగేశ్వరరావు విమర్శించారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు దీక్ష చేపట్టారు. రైతు దీక్ష లో ఎంపీ నామ నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు రాష్ట్రంలో సాగునీరు అందక రైతులు వేసిన పంటలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు రైతులు నష్టపోయిన పంటలకు పంట నష్టపరిహారం కింద ఎకరాకు 25000 నష్టపరిహారం ఇవ్వాలి డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో విఫలమైందని విమర్శించారు రైతు సంక్షేమం పేరుతో హామీలు ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది రైతులు తీవ్రంగా నష్టపోయారు వారిని పట్టించుకున్న నాధుడే కరువయ్యారు బి ఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రైతులకు అండగా ఉంటా మనీ హామీ ఇచ్చారు రాష్ట్రంలో జిల్లాలో సాగునీరు త్రాగునీరు సమస్య తీవ్రంగా ఉంది రిజర్వాయర్లో చెరువులు ఎండిపోయాయి కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం వల్లే సాగునీరు తాగునీటి సమస్య తలెత్తింది రైతులను వెంటనే ఆదుకోవాలి హామీలు ఇచ్చి ప్రజా సమస్యలను గాలికి వదిలేశారు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి కార్యకర్తలకు పిలుపునిచ్చారు రైతుల సమస్యలు పరిష్కరించేంత వరకు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సింగరేణిలో పాయాయిల్ మొక్కలు దగ్ధం...



**సింగరేణి(కారేపల్లి ఏప్రిల్ 6)**
సింగరేణి మండలంలోని ఎర్రకుంట సమీపంలో శనివారం ఉపాధిహామీ కూలీలు పెట్టిన నిప్పుకు పామాయిల్ మొక్కలు కాలిపోయాయి.బాధిత రైతు ముక్కా మహేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఎర్రకుంట ప్రదేశంలో ఉపాధీహామీ కూలీలు పనులు చేశారు. ఆతర్వాత పక్కనే ఉన్న ఎండు చెత్తకు నిప్పు పెట్టగా కాలుకుంటు పక్కనే ఉన్న పాయాయిల్ తోటకు వ్యాపించాయి. దీంతో తోటలోని కొన్న మొక్కలు పూర్తిగా కాలిపోయినట్లు రైతు మహేష్ వాపోయారు. ఆ రైతు తండ్రిగారాయణ ముక్క వెంకటేశ్వర్లు ఆ కూలీలకు ఎండలు ఎక్కువ ఉన్నాయి ఇప్పుడు ఏమి నిప్పు పెట్టవద్దని చెప్పడం అయినా గ్రామ సెక్రటరీ మెట్లు అధికారులు నిర్లక్ష్యం వల్ల కొన్ని లక్షల రూపాయలు నష్టం జరిగిందని రైతు గోడు గోడునా ఏడుస్తున్నాడు..ఈవిషయమై సంబంధిత శాఖ సిబ్బందిని అడగగా ఈవిషయమై విచారణ చేపట్టి బాధితులపై చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు తెలిపారు.

# మద్యం మత్తులో పాఠశాల గదికి నిప్పు పెట్టిన దుండగులు

### టీవీ, ఫర్నీచర్, ఆట వస్తువులు, రికార్డులు దగ్ధం
### పోలీసులకు ఫిర్యాదు చేసిన పాఠశాల హెచ్ఎం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మద్యం మత్తులో యువకులు పాఠశాల గదికి నిప్పు గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు. దీంతో గది దగ్ధమైంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని' బైరవునిపల్లి ప్రభుత్వ పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల గది కి నిప్పు పెట్టారు.శనివారం మధ్యాహ్నం భోజనం వండేందుకు నిర్వహకులు తలుపులు తీయగా గది మొత్తం కాలిపోయి ఉండటాన్ని గుర్తించారు. వెంటనే స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కు తెలియజేశారు.పాఠశాల ఆవరణలో మద్యం సీసాలు,సిగిరెట్లు వాడినట్లు అక్కడ అనవాళ్లు పడి ఉన్నాయి.మద్యం మత్తులో ఆకతాయి గా పాఠశాల స్టోర్ గది లోకి కిటికి లో నుంచి నిప్పును వదిలేశారు.. దీంతో గది లో ఉన్న టీవీ, పర్నీచర్,ఆట వస్తువులు. రికారులు తదితర వస్తువులు దగ్ధమయ్యాయి. దాదాపు 30 వేల నుంచి 40వేలు వరకు నష్టం జరిగి ఉండవచ్చునని ఉపాధ్యాయులు



అంచనా వేశారు. ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఘటన స్థలమును గ్రామపంచాయతీ కార్యదర్శి కే నాగేశ్వరరావు సందర్శించి వివరాలు సేకరించారు. విషయం ను మండల అధికారులకు తెలియజేశారు.

# గ్రామ పంచాయితీ కార్మికులలకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి




**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 6, సూర్య న్యూస్**
రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో వేలాది మంది కార్మికులు వివిధ విధులు నిర్వహిస్తూ గ్రామానికి సేవ చేస్తున్నారని అలాంటి కార్మికులకు గత మూడు నెలల నుంచి వేతనాలు ఇవ్వటం లేదని వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు )జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలం లోని కాకర్లపల్లి, రుద్రాక్ష పల్లి, గ్రామ పంచాయతీలలో కార్మికులను కలుసుకుని వారి యొక్క సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాలకు సేవ చేస్తున్నారని అలాంటి శ్రమజీవులకు ప్రతి నెల జీతాలు ఇవ్వాలని , నెల నెల జీతాలు వచ్చే విధంగా గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధి బడ్జెట్లో కేటాయించాలని, ఉద్యోగులతో పాటుగా కార్మికులకు జీతాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు బొజ్జ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్మికులు వెంకటేశ్వరావు, రవి,లక్ష్మి, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వి వి విద్యాలయం విద్యార్థుల ప్రతిభ

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 06, సూర్య న్యూస్**
లిటిల్ చాంప్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ హైదరాబాద్ వారు నిర్వహించిన తెలుగు ,గణితం రాష్ట్ర స్థాయి ప్రతిభ పరీక్షలలో లిటిల్ చాంప్స్ గణితం ఒలంపియాడ్ నందు ఎస్ దేవి శ్రీవల్లి మూడో తరగతి నుండి రాష్ట్రస్థాయి ఐదవ ర్యాంకు, డి తారక్ శ్రీమాన్ ఆరవ తరగతి నుండి రాష్ట్రస్థాయి 13వ ర్యాంకు ,ఆర్ అనీష్ అభినవ్ నాలుగవ తరగతి నుండి గోల్డ్ మెడల్ సాధించారు.తెలుగు ప్రతిభ పరీక్ష నందు కె వకుల్ సత్యకుమార్ ఐదవ తరగతి నుండి రాష్ట్రస్థాయి నాలుగవ ర్యాంకు ,ఎస్ లక్ష్మీలహరి పదవ తరగతి నుండి రాష్ట్రస్థాయి ఆరవ ర్యాంకు , జి ఈశ్వరి పదవ తరగతి నుండి రాష్ట్రస్థాయి తొమ్మిదవ ర్యాంకు ,ఎస్ నేహా సంజన ఏడవ తరగతి నుండి రాష్ట్రస్థాయి 14వ ర్యాంకు ,యశ్వంత్ మూడో తరగతి నుండి,లక్ష్మీ సృజనా శ్రీ 8వ తరగతి నుండి తెలుగు ప్రతిభా పరీక్షలో గోల్డ్ మెడల్ సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ తో పాటుగా క్యాష్ అవార్డు, పుస్తకాలు మరియు మెమంటో బహుకరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను వివి విద్యాలయం కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్ రెడ్డి, ప్రిన్సిపల్ వంశీకృష్ణ అభినందించారు. తెలుగు ఉపాధ్యాయిని ప్రమీల రాణి,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



# దివ్యాంగునకు చేయూత

**వైరాసూర్యరూరల్ న్యూస్:**



దివ్యాంగులకు వారి అవసరాలకు అనుగుణంగా వారికి కావలసిన సామాగ్రిని అందించడంలో లయన్స్ క్లబ్ వైరా ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ అన్నారు. స్థానిక కొమిరిశెట్టి శ్రీధర్ ఇంటి వద్ద క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొమిరిశెట్టి శ్రీధర్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయన దాతృత్వంతో వైరాకు చెందిన దివ్యాంగుడు ఎలగందుల కోటేశ్వరరావుకు మూడు చక్రాల సైకిల్ పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడినారు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు మాట్లాడుతూక్లబ్ లో కొమిరిశెట్టి శ్రీధర్ సభ్యత్వం తీసుకున్న మొదటి సంవత్సరమే క్లబ్లో ఉత్సాహంతో వివిధ రకాలైన సేవా కార్యక్రమాలు వారి కుటుంబ సభ్యుల శుభకార్యాల రోజులలో చేయడంతో పాటుగా వివిధ సందర్భాల్లో వివిధ రకాల ఆర్థిక సహాయాన్ని క్లబ్ కు అందజేయడం జరిగిందని ఆయన తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ వనమా విశ్వేశ్వరరావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కొమిరిశెట్టి శ్రీధర్ పుష్పావతి సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, నంబూరు రామారావు, తాడికొండ రాము, మరికంటి రాంగోపాల్, కట్ల సురేష్ వజినేపల్లి చక్రవర్తి, నూకల శ్రీనివాసరావు, వై.బుచ్చిరామారావు,నాళ్ళ గంగాధర్, కొమిరిశెట్టి కృష్ణ, లీలావతి పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# యనమాల నాగరాజు సేవలు అభినందనీయం

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (6) :**
పట్టణంలో అంబేద్కర్ నగర్ చెందిన సీనియర్ కండాక్టర్ (ఏ డీ సీ సత్తుపల్లి డిపో) నాగరాజు జన్మదినం సందర్భంగా, ఆయన వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులకు 60 రోజులకు సరిపడ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సత్తుపల్లి ఆర్ టీ సీ సిబ్బంది యనమాల నాగరాజుకు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ, నాగరాజు సేవలు అభినందనీయం అని పట్టణ ప్రజలు, తోటి ఆర్ టీ సీ సిబ్బంది అంటున్నారు. అందులో భాగంగా సత్తుపల్లి (ఏ డీ సీ సిబ్బంది), నాగరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ టీ సీ సిబ్బంది,కండాక్టర్ కిన్నెర ఆనంద్, యనమాల నాగరాజు, వారి కుటుంబ సభ్యులు, ప్రయాణికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# డిగ్రీ ఫలితాల్లో ఆర్జేసి ప్రభంజనం





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ 1,3,5 వ సెమిస్టర్ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.వీరిలో బి ఎస్సీ లోఎస్.కె.సల్మా 8.13, ఎం. డి.ఆయేషా 8.05, ఎన్. సాత్విక 8.03,బి.విజయ లక్ష్మి 8.01,బి.శ్రీలక్ష్మి 8.0,వి.హారిక 8.74,ఎన్.భవాని 8.24,ఎస్. కె. ఖాజాబి 8.20,జి.శైలజ 8.01మార్కులు సాధించారన్నారు.

అదేవిధంగా బీకాం లో జీ.గోపిక 8.52,జి.సమీరా 8.18,ఎస్. రుస్తం కె అలీ 8.12, డి.వర్షిణి 8.04, కె ప్రవల్లిక 8.03,జి.కుమార్ 8.03, కె.మానసా 8.02, సాధించారని వెల్లడించారు.అలాగే బి ఏ లో ఎస్కే. ఇఫ్తిజం 7.70,ఎస్. కె జాస్మిన్ 7.65,ఎస్. డి. సమ్రీన్ 7.50,ఎల్. శ్రావణి 7.18,వి.ఐశ్వర్య7.18 పాయింట్లు సాధించి ఆర్జేసి విద్యార్థుల సత్తా చాటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో పలువురు వివిధ రంగాల్లో ఉన్నత మైన స్థితి లో స్థిర పడ్డారని తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విద్యార్డులకు దీటు గా క్యాంపస్ ప్లేస్ మెంట్ లలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. దీనికి తమ కళాశాల విద్యార్థులపై అధ్యాపకుల పర్యవేక్షనే కారణమని తెలిపారు.

విద్యార్థులు వుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యా చరణ రూపొందించిందని వివరించారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్డులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.లింగయ్య తదితరులు పాల్గొన్నారు....

# గంజాయి సరఫరా, ఆర్థిక మూలాలపై ఉక్కుపాదం



## మల్టీజోన్ ఐజీపీ ఏవీ.రంగనాథ్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గంజాయి సరఫరా , ఆర్థిక మూలాలపై ఉక్కుపాదం మోపాలని మల్టీజోన్ ఐజీపీ ఏవి. రంగనాథ్ అన్నారు. నేర సమీక్ష సమావేశానికి మల్టీజోన్ - 1 ఐజీపీగా మొదటి సారిగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కు విచ్చేసిన ఏవి. రంగనాథ్ ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేశారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నేర సమీక్ష సమావేశం ఐజీపీ మాట్లాడుతూ..జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాల నిర్మూలనకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, ప్రధానంగా సరిహద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులను సమన్వయం చేసుకొని కట్టడి చేయాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అక్రమ ఫైనాన్స్ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని, పేద, మధ్య తరగతి ఆర్థిక అవసరాన్ని ఆసరాగా తీసుకుని అధిక వడ్డీలు,స్కీమ్ ల పేరుతో అమాయకుల నుండి డబ్బులు తీసుకొని ఇవ్వకుండా వేధిస్తునట్లు ఫిర్యాదులు వస్తే కేసులు నమోదు చేయాలన్నారు. నగరంలో బైక్ ఫైనాన్స్ కిస్తీలు కట్టలేదని యువకుడిపై దాడి, దుర్మరణానికి కారణమైన ఫైనాన్స్ రికవరీ ఏజెంట్లతో పాటు ఫైనాన్సర్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఆదేశించారు. అక్రమార్జనకు అలవాటు పడిన భూకబ్జాదారులను వదిలిపెట్టవద్దని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెరుగుతున్న టెక్నాలజీ తగ్గట్టుగా సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో అనాలిసిస్ టీమ్ పటిష్ట పరచాలని సూచించారు.పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం, నగదు, మాధకద్రవ్యాల అక్రమ రవాణా నియంత్రణ చర్యలు, సరిహద్దు మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో పకడ్బందీగా తనిఖీలు, ఇరు రాష్ట్రల సరిహద్దు పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాని అన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విధిగా విజబుల్ పోలీసింగ్ అమలు చేయాలని తద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. ఎట్టి పరిస్థితులలో పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా జరుగరాదని, పోలీసు, మైనింగ్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పటిష్టమైన నిఘా పెడుతూ ఇసుక అక్రమ రవాణా పూర్తిగా కట్టడి చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా చేసే వాహనాలకు సీజ్ చేసి జరిమానా విధించాలని ఆదేశించారు. నిబంధనలు విరుద్ధంగా సరిహద్దు రాష్ట్రాల నుండి ఇసుకను అక్రమంగా తరలించే వాహనాలు దొరికినవి దొరికినట్లు సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.ఎన్నికల సందర్భంగా తీసుకుంటున్న చర్యలు, అనుసరిస్తున్న వ్యూహం పై ఎన్నికల బందోబస్తు, శాంతిభద్రతలపై పోలీస్ కమిషనర్ వివరించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు,విచారణలో ఎస్సీ ఎస్టీ, పోక్సో ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ కేసులతో పాటు దీర్ఘకాలిక పెండింగ్ కేసులు, తీవ్రమైన కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు.సమావేశంలో అడిషనల్ డీసీపి లా అండ్ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపి గణేష్,ఏఎస్పీ అవినాష్ కుమార్, మౌనిక, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, రహెమాన్, రఘు, శ్రీనివాసులు, ప్రసన్న కుమార్ , బోజరాజు, మల్లయ్య, ఫణింద్ర, నర్సయ్య, సిఐలు, ఆర్ ఐ లు ,ఎస్సైలు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ముగిసిన వృత్తినైపుణ్య శిక్షణా తరగతులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విద్యార్థులకు విద్యతో పాటు వృత్తి నైపుణ్య మెళకువలు కూడా అవసరమని గుండాల కృష్ణ తెలిపారు. శనివారంతో ఆరు రోజుల శిక్షణా తరగతులు ముగింపు వేడుకలకు హాజరైన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పలు ప్రవేశ పరీక్షలకు సమయపాలనతో పాటు మెళకువలు కూడా ముఖ్యమని దిశానిర్దేశం చేసారు. సి.ఆర్.టి. పేరుతో నిర్వహించే ఈ శిక్షణా తరగతులు విద్యార్థులకు పలు బహుళ జాతి కంపెనీల ఎంపికలో క్రియాశీలకంగా ఉంటుంది అని, ఈ శిక్షణలో తక్కువ సమయంలో ప్రశ్నలకు సమాదానం ఇచ్చే మెళకువలు, ఎనలిటికల్ స్కిల్స్ అవగాహన కల్పిస్తారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా ॥ జి. ధాత్రి తెలిపారు. ఈ శిక్షణలో సి.యస్.సి, ఈ.సి.ఈ, ఈఈఈ, మెకానికల్ మరియు సివిల్ విద్యార్థులకు అందించామని, తద్వారా అన్ని పోటీ పరీక్షలకు సిద్ధంగా ఉంటారని వారు తెలిపారు. ఆప్టిట్యూడ్, రీజనింగ్ తో పాటుగా ప్రాబ్లమ్ సాల్వింగ్ పై అవగాహన కల్పించామని కళాశాల ప్రిన్సిపల్ డా ॥ జి. రాజ్కుమార్ తెలిపారు. జాతీయ స్థాయిలో జరిగే బహుళ జాతి కంపెనీల ప్రవేశానికి కావలసిన పూర్తి శిక్షణను ఈ ఆరు రోజులలో అందిచామని వారు తెలిపారు. టీవియస్, ఇన్ఫోసిస్ మరియు హెచ్ సీయల్ వంటి కంపెనీల రిక్రూట్మెంట్స్ను అనుసరించి గతంలో వచ్చిన ప్రశ్నాపత్రాలను నమూనాగా తీసుకొని శిక్షణనిప్పించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షకులను అభినందించి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో శిక్షకులు బాషా, పి. ధీరజ్, కె. దుర్గాప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా॥ కె. అమిత్ బంధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా ॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా॥ జె. రవీంద్రబాబు. డా ॥ యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ.యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఐజీపీ ఏవి.రంగనాథ్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
భూకబ్జా గ్యాంగ్ లను ఉపేక్షించవద్దని మల్టీజోన్ -1 ఐజిపి ఏవి రంగనాథ్ అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా శనివారం జిల్లాకు చేరుకున్న ఐజిపి రంగనాథ్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలసి ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. సమస్య పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్ లో ఇటీవల ఫిర్యాదు చేసిన బాధిత ఫిర్యాదుదారులతో ఐజిపీ నేరుగా ఫోన్లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు స్పందించిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...భూ అక్రమ దందాలతో బాధితులను బెదిరించి దౌర్జన్యాలు,దాడులు చేసేవారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. క్రిమినల్ చర్యలు వున్నప్పటికి సివిల్ కేసులని వదిలేస్తే కబ్జాలు, దాడులు, దౌర్జన్యాలు పెరిగే ఆవకాశం వుంటుందనే విషయాన్ని పోలీస్ అధికారులు గ్రహించి అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుందన్నారు. సామన్యులకు న్యాయం జరిగినప్పుడే సమస్యలున్న ప్రజలు సైతం నిర్భయంగా ఫిర్యాదులు చేస్తారని పెర్కొన్నారు. ప్రధానంగా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయువద్దన్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలన్నారు.ఏఎస్పీలు అవినాష్ కుమార్, మౌనిక ,టౌన్ ఏసీపీ రమణమూర్తి పాల్గొన్నారు.



# వెంకటరెడ్డిని పరామర్శించిన సీ పీ ఐ నేతలు :



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....

మండల పరిధిలోని గైగోళ్ళపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ వెంకటరెడ్డిని శనివారం సీ పీ ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అజ్మీర రామ్మూర్తి నాయక్, కూసుమంచి మండల కార్యదర్శి భూక్యా నరసింహా, జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, నాయకులు కత్రోజు పాండు రంగ చారి, సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, జిల్లా లాలు, జిల్లా సైదులు, జిల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూక్యా కిషన్ నాయక్ కు నివాళులు అర్పించిన సీ పీ ఐ పార్టీ నేతలు :



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

మండల పరిధిలోని లాల్ సింగ్ తండా.గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ నాయకులు కామ్రేడ్ భూక్యా కిషన్ నాయక్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, శనివారం తన నివాస గృహంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీ పీ ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, వారి భౌతికకాయానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ , వారి మరణం పార్టీకి తీరని లోటు అని కొనియాడారు. కిషన్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ప్రముఖులు తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి నాయక్, కూసుమంచి మండల కార్యదర్శి భూక్యా నరసింహా, జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్ ,బానోత్ జగన్ నాయక్ మాలోత్ రామ్మూర్తి నాయక్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, నాయకులు కత్రోజు పాండు రంగ చారి, సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, భూక్య మంగీలాల్ నాయక్ , సంఘ భక్తుల దేవేందర్ రెడ్డి , భూక్య ప్రసాద్, భూక్య ప్రశాంత్ ,జిల్లా లాలు, జిల్లా సైదులు, జిల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

హైదరాబాద్ తుక్కుగూడ లో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభ కు నేలకొండపల్లి మండలం నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. తొలుత నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు.మండలం లోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలకు రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంపీటీసీ కట్టెకోల సుధాకర్, భద్రయ్య, వెంకన్న,చెరువు స్వర్ణ, కుక్కల హనుమంతరావు, రేలా సర్విరెడ్డి.గరిడేపల్లి రామారావు.కొడాలి గోవిందరావు,బోయిన వేణు,కొమ్మినేని విజయ్, మక్తాల రామకృష్ణ,యడవల్లి హుస్సేన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణమ్మ దశదిన కార్యక్రమానికి హాజరైన సిపిఎం పార్టీ

## -రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వర రావు.



ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్:-

వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గామాసు జోగయ్య సతీమణి నారాయణమ్మ దశదిన కార్యక్రమానికి శనివారం సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు హాజరైనారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని నారాయ ణమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.తొలుత రామాపురం సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బుర్రి రవికుమార్ గత నెల రోజుల క్రితం మృతి చెందారు.రవి భార్యను కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యర్రా శ్రీను, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య,మండల కమిటీ సభ్యులు గొల్లపూడి కోటేశ్వరరావు,రామిశెట్టి సురేష్,నల్లమోతు హనుమంతరావు, సగ్గుర్తి సంజీవరావు, షేక్ లాల, మేడగాని తిరుపతిరావు, దేవరకొండ రామకృష్ణ, గొర్రాజు రాములు,కూడెల్లి నాగేశ్వరరావు,తాళ్లూరి వెంకటనారాయణ,కోలా రాములు, చిత్తారు కిషోర్, నాగులవంచ వెంకట్రామయ్య,షేక్ నాగుల మీరా, కోలా నాగేశ్వరరావు, వీర వెంకయ్య, కుర్ర వెంకటరామయ్య, తేలప్రోలు రాధాకృష్ణ,యరమల శ్రీనివాసరెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 9న కరుణగిరి నూతన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సగిలి ప్రకాష్ అభిషేక మహోత్సవంను విజయవంతం చేయండి

## -బిషప్ ఉడుముల బాల ఖమ్మం మేత్రాసన పాలనాధికారి



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

ఏప్రిల్ 6 ఖమ్మం నగరం ప్రపంచ కతోలిక శ్రీసభ పాలకులు మహాగన పోప్ ఫ్రాన్సిస్ ఆదేశాలతో కడప పీఠానికి చెందిన గురువు సగిలి ప్రకాష్ ను ఖమ్మం నూతన పీఠాధిపతిగా గత నెల మార్చి 17న ఉత్తర్వులు ఆదేశాలతో నియమితులయ్యారు ఈ సందర్భంగా ఖమ్మం ఇన్చార్జి బిషప్ ఉడుముల బాల సందేశమిస్తూ ఈనెల 9న ఉదయం 9:30 గంటలకు నూతన పీఠాధిపతి సగిలి ప్రకాష్ గురువును నూతన బిషప్ గా అభిషేక కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల కతోలిక పీఠాధిపతులు ,గురువులు,కన్య స్త్రీలు ఉమ్మడి రెండు జిల్లాల నుండి పదివేల మందికి పైగా హాజరవుతారని హైదరాబాద్ ఆగ్ర పీఠాధిపతులు కార్డినల్ పూల అంతోని, ప్రధాన అభిషేక పీఠాధిపతులు బిషప్ గాలి బాలి కడప పీఠాధి పరిపాలనాధికారి, ఇన్చార్జి బిషప్ వరంగల్ పీఠాధిపతులు ఉడుముల బాల వారిచే ఈ అభిషేక మహోత్సవము జరిపించనున్నారు ఈ శుభ 'తరుణంలో భారత దేశ పాపు ప్రతినిధి సెక్రటరీ ఆదేశాలతో ఆంధ్ర తెలంగాణ తమిళనాడు ఇతర రాష్ట్రాలకు చెందిన బిషప్ లతోపాటు మఠాధిపతులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి ఖమ్మం జిల్లా కతోలిక భక్తులతో పాటు తదితర కతోలిక సంఘస్తులు పాల్గొంటారని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని బిషప్ ఉడుముల బాల సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ కనపర్తి ప్రకాష్, ఫాదర్ ఫ్రాన్సిస్, ఫాదర్ జోజి రెడ్డి, కరుణగిరి ఫాదర్ మ్యాత్యు వరప్రసాద రాజు, ముత్తమాల ప్రసాద్, కొమ్ము ప్రసాద్, ఎంజి సుందరి పాల్గొన్నారు.

# చలి వేంద్రాన్ని ప్రారంభించిన యం పీ టీ సీ కాసాని :



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....

రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో పెండ్ర గోపాల్ చేయూత ట్రస్ట్ సౌజన్యంతో సీనియర్ పాత్రికేయులు పెండ్ర అంజయ్య స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ,రోజు రోజుకు మండుతున్న ఎండలకు, ప్రజల అవసరాలను గుర్తించి, ప్రజల కోసం వేసవి కాలం దాహార్తిని తీర్చేందుకు ఈ మంచి కార్యక్రమం చేసిన పెండ్ర అంజయ్య ను గ్రామస్తులు అభినందిస్తున్నట్లు తెలిపారు. పెండ్ర అంజయ్య గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారని, గ్రామస్థుల నుంచి అభినందనలు పొందుతున్నారని, తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, పార్టీ నాయకులు కూడా ప్రజల్లోకి వెళ్ళాలని, ప్రజల అవసరాలను గుర్తించి పని చేయాలని ,తద్వారా పార్టీకి, ప్రభుత్వానికి మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైనా కత్తి శ్యామ్, మొక్క రాము, అంబాల లక్ష్మీనారాయణ, ముద్రబోయిన సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దంతాల శ్రీనివాస్, గోపగాని వీరబాబు, అంబాల రామనాథం, మాజీ వార్డు సభ్యుడు ఐతగాని రంగయ్య, బాలబోయిన శ్రీనివాస్, తమ్మరబోయిన లక్ష్మయ్య, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బెజవాడ శ్రీకాంత్, గోపగాని ముత్తేశం, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండా ప్రసాద్, ఐతగాని నర్సింహారావు, వల్లెపు గోపాల్, పెండ్ర ప్రసాద్, గుమ్మడెల్లి నరేష్, పెండ్ర వెంకన్న, ఉపేందర్, గణేష్, వెంకన్న, వెంకటేశ్వర్లు, రిక్కి, ఐక్కయ్య, గురువులు తదితరులు హాజరయ్యారు.

# ఉచితంగా బోన్ మ్యారో చికిత్స చేయిస్తాం

**-వికాస తరంగిణి బాధ్యులు పొలాస్ శ్రీనివాసరావు**

**-సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మందుల పంపిణీ**



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)**

తలసేమియా తో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా బోన్ మ్యారో చికిత్స చేయిస్తామని వికాస తరంగిణి బాధ్యులు పొలాస్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం లోని సంస్థ కార్యాలయం వద్ద చిన్నారులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తలసేమియా చిన్నారుల కోసం 14 ఏళ్ళకు పైగా నిరంతరాయంగా సేవలందిస్తున్న సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు ప్రశంసనీ యమైనవని అన్నారు. వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఇక నుండి ప్రతి సంవత్సరం ఒక చిన్నారికి బోన్ మ్యారో చికిత్స ఉచితంగా చెపిస్తామన్నారు. డే కేర్ సెంటర్ లో రక్తం ఎక్కించుకునే చిన్నారులకు అన్నదానం చేస్తామన్నారు. వైద్యులు జితేందర్, నారాయణ మూర్తి మాట్లాడుతూ ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని, చిన్నారులు జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు. హెచ్.బి 9 శాతం ఉండేలా చూసుకోవాలి అన్నారు. వేసవిలో చిన్నారులకు రక్తం అందడం లేదని, దాతలు ముందుకొచ్చి రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి ప్రొద్దుటూరి రవిచందర్, సంస్థ సభ్యులు పి.అనిత, వికాస తరంగిణి బాధ్యులు శాంతి తదితరులు పాల్గొన్నారు.

# జి.యస్.ర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీఎస్సీ మెటీరియల్ అందజేత



ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :- మండలంలో డీఎస్సీ కి ప్రిపేర్ అవుతున్న 150 మందికి జి.న్.ర్ ఫౌండేషన్ అధ్యక్షులు జంగా. గురునాథరెడ్డి ఆధ్వర్యంలో దాత వి.ఎస్.కే కన్స్ట్రక్షన్స్ అధినేత వేజెండ్ల సాయికుమార్ సహకారంతో సుమారు 1,50,000 విలువ గల ఎస్& ఎస్ పబ్లికేషన్స్ డీఎస్సీ మెటీరియల్ ను శనివారం యస్.జె.కేయం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మెటీరియలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పి.ఆర్.టి.యు జిల్లా కార్య దర్శి రంగారావు మాట్లాడుతూ ఇంతమందికి డీఎస్సీ మెటీరియల్ అందించిన దాత వేజెండ్ల సాయికుమార్ ను ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానం చేశారు.ప్రతి ఒక్కరూ డీఎస్సీ మెటీరియల్ ను చక్కగా ఉపయోగించుకొని రాబోయే డీఎస్సీలో ఉద్యోగం సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.జె.కేయం డైరెక్టర్ దండెం. సత్యనారాయణ రెడ్డి, ప్రతిభ స్కూల్ అధినేత గిరిధర్,దాతలు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, శీలం శ్రీమన్నారాయణ రెడ్డి,వేమిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, శివ,సుదర్శన్ ఫౌండేషన్ అధినేత జగదీష్ పాల్, యన్నం హరిహర నాద్ రెడ్డి,బొల్లె పోగు.నరేష్(యు. కె) యన్నం హర్షవర్ధన్ రెడ్డి.పి.ఆర్.టి.యు జిల్లా బాధ్యులు రుద్రపోగు. శ్రీనివాసరావు, పి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు శెట్టిపల్లి. సంగిరెడ్డి,డీఎస్సీ అభ్యర్థులుపాల్గొన్నారు.

# నేడు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**టి.జీ.ఓ అధ్యక్ష కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ,మోదుగు వేలాద్రి**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుల కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ ,మోదుగు వేలాద్రి అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ శేషు ప్రసాద్ మహిళా అధ్యక్ష కార్యదర్శులు ఉషశ్రీ సుధారాణి ఆధ్వర్యంలో నేడు (ఆదివారం )సాయంత్రం 6 గంటలకు టీజీవో భవనం నందు ఖమ్మం జిల్లాలోని ముస్లిం ఉద్యోగిని ఉద్యోగులకు "ఇఫ్తార్ విందు"కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగిందని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ మోదుగు వేలాద్రి ఒక ప్రకటలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ పాల్గొంటున్నారు. అసోసియేట్ ప్రెసిడెంట్ బి. శ్యామ్. కోశాధికారి ఎం ఉపేందర్ రెడ్డి. ఉపాధ్యక్షులు ఏ జగన్మోహన్ రావు. జాయింట్ సెక్రెటరీ ఏ. పరమేశ్వర్ రెడ్డి మహిళా ప్రతినిధి .జీ. దీపా రెడ్డి. ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. రామకృష్ణ గౌడ్. కార్య నిర్వాహక సభ్యుడు పి. యాదగిరి గౌడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీజీవో జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ అసోసియేట్ ప్రెసిడెంట్ భానోత్ దస్రు ట్రెజరర్ కస్తాల వెంకటేశ్వర్లు





ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలోని టీఎన్జీవోస్ నాయకులు క్లాస్ ఫోర్త్ సంఘ నాయకులు డ్రైవర్ సంఘ నాయకులు పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సంఘ బాధ్యులు సి.పి.ఎస్ జిల్లా బాధ్యతలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు . ఖమ్మం జిల్లాలోని ఉన్న ముస్లిం ఉద్యోగిని ఉద్యోగులు తప్పనిసరిగా ఇఫ్తార్ విందు కార్యక్ర మానికి హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం రంజాన్ సబురాలను నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని పాఠశాల చిన్నారులు మతసా మరస్యాన్ని చాటుతూ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు పవిత్ర ఖురాన్ చదువుతూ నమాజులో పాల్గొన్నారు. నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగణం చేసుకొని రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. సేమ్యాలు ఒకరికొకరు పంచుకుంటూ తమ ఆత్మీయతను తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ పవిత్ర రంజాన్ దీక్షా దక్షిత కు ప్రతీకగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. రోజంతా కఠిన ఉపవాస దీక్షలో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మికత వెల్లివిరుస్తున్నది అన్నారు. అందరూ కలిసిమెలిసి ఐక్యతను చాటుతూ మతసామరస్యాన్ని తెలియజేస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి కోసం కాలువ కట్టల పై కొనసాగుతున్న గస్తీ...!

**-అన్ని శాఖల అధికారుల పర్యవేక్షణలో నీటి సరఫరా**




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తాగునీటి నివారణ కోసం విడుదల చేసిన నీళ్లు సక్రమంగా ఖమ్మం జిల్లా కేంద్రం కు చేరేలా అధికార యంత్రాంగం కాలువ కట్టలపై గస్తీ చేపట్టింది. పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ కాలువ ద్వారా ఖమ్మం ప్రజల తాగునీటి కోసం ప్రత్యేకంగా విడుదల చేసిన నీటిని ఎలాంటి ఆటంకాలు లేకుండా,నీటి చోరీ లేకుండా నీటిని పంపిచేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టారు. కూసుమంచి మండలం నుంచి ఖమ్మం పట్టణం వరకు కూసుమంచి, నేలకొండపల్లి,ముదిగొండ, ఖమ్మం రూరల్,ఖమ్మం అర్బన్ ఆయా మండల అధికారులు గస్తీ ఉంచారు. నేలకొండపల్లి మండలం లోని మోటాపురం, రాజేశ్వరపురం, అమ్మగూడెం,ఆరెగూడెం గ్రామాల కాలువ సరిహద్దు వరకు మండల అధికారులు గస్తీ కాస్తున్నారు.కాలువ కట్టల కు ఇరువైపులా ఉన్న వ్యవసాయ మోటార్ల ఫీజ్లను తొలిగించారు.మరి కొన్నింటిని మోటారను తీసేశారు.అమ్మగూడెం రాజేశ్వరపురం వద్ద ఉన్న యూటీల నుంచి సుక్క నీరు కూడా కిందకు రాకుండా బస్తాలతో యూటీలను బంద్ చేశారు. కాలువ కట్టలపై రైతులు వచ్చి నీటి కోసం లాకులు ఎత్తకుండా కాపలా(గస్తీ )కాస్తున్నారు. కాలువ కట్టపై అడుగడుగునా వివిధ శాఖల అధికారులు పహారా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు తో పాటు ఆయా పంచాయతీల కార్యదర్శులు ఇరిగేషన్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. నీటి సరఫరా పూర్తి అయ్యేవరకు రాత్రి పనులు మీరంతా కాలువ కట్టలపై విధులు నిర్వహించనున్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైకిస్ట్



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్6, సూర్య న్యూస్**

సత్తుపల్లి మండలం పాకలగూడెంకు చెందిన ఎస్కే మైబు సత్తుపల్లిలో పని నిమిత్తం బైక్ పై వస్తుండగా మాధురి ఫంక్షన్ హాల్ వద్ద ఫ్లైఓవర్ మీద బ్రేక్ డౌన్ అయిన లారీని గమనించకుండా వెనుక నుంచి ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో మైబు కాలు విరగ్గా క్షతగాత్రుడుని సత్తుపల్లి ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

# "జన"మంతా జాతరకు...!

## - పాలేరు నుంచి వందలాదిగా తుక్కుగూడ తరలిన కాంగ్రెస్ శ్రేణులు
## - జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన దయాకర్ రెడ్డి



**ఖమ్మం సూర్య బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో విడుదల కోసం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన జన జాతర బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ , తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, జనం భారీగా తరలి వెళ్లారు. నాలుగు మండలాల్లోని దాదాపు అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు, ప్రజలు వందలాదిగా బస్సుల్లో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ ర్యాలీని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా జాతీయ మేనిఫెస్టో విడుదల కానుందని, ఇందిరమ్మ రాజ్యంలో దేశ వ్యాప్తంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందబోతున్నాయని అన్నారు. గతంలో తుక్కుగూడ సభానంతరం నిరంకుశ బీఆర్ ఎస్ కు బీటలు వారాయని, ఇప్పుడు ఈ సభానంతరం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతా జాగ్రత్తగా వెళ్లి... క్షేమంగా స్వస్థలాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# రైతుకు కేసీఆర్ భరోసా

## - తెలంగాణ గొంతుక బీఆర్ ఎస్ ఎంపీలు, - అన్నదాతలను ఆదుకోవాలి
## - కల్లూరు లో జరిగిన రైతు భరోసా దీక్షలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, సండ్ర వెంకట వీరయ్య





**కల్లూరు, ఏప్రిల్ 06 : సూర్య న్యూస్**

కెసిఆర్ అన్నదాతలకు అన్ని విధాల అండదండలుగా ఉండి రైతుబంధుగా పేరుగాంచి, రైతులను అన్ని విధాలా ఆదుకున్నారని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఎంపీ నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పిలుపుమేరకు శనివారం కల్లూరు లో జరిగిన రైతు భరోసా దీక్షలో నామ పాల్గొని మాట్లాడారు .బీఆర్ఎస్ పార్టీ మాత్రమే రైతు పక్షాన నిలబడి ఉందని అన్నారు. పార్లమెంట్లో తెలంగాణ వాణి బలంగా ఉండాలంటే బీఆర్ఎస్ ఎంపీలు గెలవాల్సిన అవసరం ఉందని అన్నారు. అసమర్థ కాంగ్రెస్ పాలన వల్ల ప్రజలు తాగు ,తాగు నీరు అందక నరక యాతన అనుభవిస్తున్నారని అన్నారు .సరైన సమయంలో సాగునీటిని ఇవ్వ లేకపోవడం వల్ల పంటలు ఎండిపోయి తీవ్ర నష్టానికి గురయ్యారని చెప్పారు .ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, వారికి ఇస్తానన్న రూ. 500బోనస్ ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు .పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఎంపీలు రైతులకు అండగా ఉండి తీవ్రంగా వ్యతిరేకించడం జరిగిందని చెప్పారు .వాళ్ళ చట్టాలను కేంద్రం వెనక్కి తీసుకునేంత వరకు కొట్లాడడం జరిగిందని గుర్తు చేశారు .తెలంగాణ రాక ముందు ఉన్న పరిస్థితులు ప్రస్తుతం తెలంగాణలో ఉన్నాయని, ఆనాడు 25 లక్షల మంది దుబాయి, ముంబాయి వంటి సుదూర ప్రాంతాలకు వలస వెళ్లి కూలినాలి చేసుకునే వారని ,కేసీఆర్ సీఎం అయిన తర్వాత ప్రతి ఒక్కరూ వ్యవసాయం చేసి, పెద్ద ఎత్తున పంటలు పండించి సంతోషంగా జీవించారని అన్నారు. కానీ ఇప్పుడు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని, పంటలు ఎండిపోయి, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . సముద్రంలో వృధాగా కలుస్తున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడం కోసం



గోదావరి నీటిని 600 మీటర్ల పైకి తీసుకొచ్చి వదిలిపెట్టి తద్వారా రైతులకు సాగునీటిని అందించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని , ఇది ఒక చరిత్ర అన్నారు.కెసిఆర్ రైతు పక్షంగా ఉండడం వల్ల పెద్ద ఎత్తున పంటలు సాగు జరిగినాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు అన్ని ఒట్టి బూటకమని కొట్టి పారేశారు. కాళేశ్వరంపై తన పార్లమెంట్లో అనేక ప్రశ్నలు అడిగిన సందర్భం లో కేంద్రం స్వయంగా అవినీతి లేదని , ఎనభై వేల కోట్ల వరకు ఖర్చు చేశారని,తద్వారా సాగు, తాగునీరు అందిస్తున్నారని వివరించడం జరిగిందని నామ గుర్తు చేశారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామ రైతు బిడ్డని ,రైతు కష్టాలు తెలిసిన మంచి మనిషి అని అన్నారు. పార్లమెంట్లో రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చినప్పుడు నామా ఎంపీలను సమీకరించి కేంద్రంపై పెద్ద ఎత్తున కొట్లాడి ఆ చట్టాలను వెనక్కి తీసుకునేలా చేసిన పోరాట పటిమ గల నాయకుడని కొనియాడారు నామ ను మంచి మెజార్టీతో గెలిపించుకొని పార్లమెంట్ కు పంపించాలని రవిచంద్ర విజ్ఞప్తి చేశారు .ఇంకా ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్,నాయకులు పాలెపు రామారావు , వెంకటేశ్వరరావు దొడ్డ శ్రీనివాసరావు ,వెంకట లాల్ ,కొత్తూరు ఉమామహేశ్వరరావు ,చారి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ,ఎంపీటీసీ లు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు

# ఇసుక మాఫియా ఆగేదెన్నడు :

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండల పరిధిలోని గోరీల పాడు తండా, తుమ్మల తండా, సూర్యాపేట జిల్లా మోతే మండలం రాయకుంట తండా, నేరడ వాయి, తుమ్మ గూడెం, తిరుమలాయపాలెం మండలం కాకరవాయి నుండి ఇసుక అక్రమ దందా కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలని ,అధికార యంత్రాన్ని ఆదేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో అది కనిపించని పరిస్థితి ఉంది. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా సాగుతుంది. మండలం నుండి ఇసుక అక్రమ రవాణా సాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. బహిరంగంగా ఇసుక అక్రమ రవాణా సాగుతున్నప్పటికీ అధికార యంత్రాంగం,మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వేలాది రూపాయలు చేతులు మారుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. స్థానికంగా ట్రాక్టర్ ట్రక్కు ఇసుకను రూ,6 నుంచి రూ,7000 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. పోలీసు కార్యాలయం ముందు నుంచి అక్రమ రవాణా సాగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు మాత్రం ఒకరి పై ఒకరు చెప్పుకుంటూ ,రెవిన్యూ మైనింగ్ అధికారులు మాత్రం మాకు ఏమీ అంటి ముట్టీ నట్లుగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలని పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేసినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇసుకాసురులు ఇష్టాను సారంగా రాత్రి పగలు తేడా లేకుండా ఇటుకను తరలిస్తున్నారు. కానీ ఇసుక సూరులదే ఆడింది ఆట పాడిందే పాటగా అడ్డు అదుపు లేకుండా మండలంలో ఇసుక ఇష్టానుసారంగా తరలిస్తున్నారు. ఇప్పటికైనా ముఖ్యంగా మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు దృష్టి సారించి ఇసుకను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి పోతున్న క్రమంలో ఇసుక తవ్వకాలతో మరింత భూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశం ఉంది. కాగా ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లను నెంబర్ ప్లేట్ లేకుండా రవాణా కొనసాగిస్తున్నారు. పరిసర ప్రాంతంలో ఇసుక నిలువలు ఏర్పాటు చేసి ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# పట్ట పగలే వెలుగుతున్న వీధిలైట్లు :

## -అగ్నికి ఆహుతి అయిన హరితహారం మొక్కలు :
## -అధికారుల జాడేది :





**కల్లూరు సూర్య న్యూస్ ఏప్రిల్ (6) :**

మండల పరిధిలోని తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో గత 15 రోజులుగా పట్ట పగలే వీధి లైట్లు వెలుగుతున్నాయి. గ్రామంలో గ్రామ పంచాయతీ అధికారులకు ఎన్ని సార్లు సమాచారం ఇచ్చినా కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా గ్రామ పంచాయతీ అధికారులు ఉంటున్నారని, గ్రామస్తులు వాపోచున్నారు.

అందులో బాగంగా దళిత వాడలో మిషన్ భగీరథ నీళ్లు కింద వీధి వారికి నీళ్లు పోవుటకు నల్లీలను ఏర్పాటు చేయమని గ్రామస్తులు పంచాయితీ అధికారులకు ఎన్ని మార్లు తెలిపినా కూడా కుంటి సాకులు చెబుతున్నారని, గ్రామస్తులు తెలిపారు. ఇధి ఇలా ఉండగా, గ్రామంలో తారు రోడ్డు కు ఇరువైపులా హరిత హారం మొక్కలు అగ్నికి ఆహుతి అయ్యాయి. అక్కడక్కడ నీళ్లు లేక నాటిన హరిత హారం మొక్కలు ఎండి పోతూ, ఉన్నాయి. కనీసం వీటి గురించి పట్టిచ్చుకున్న నాధుడే కరువయే. ఇకనైనా గ్రామం పై దృష్టి సారించి గ్రామంలో ఏటువంటి సమస్యలు తలెత్తకుండా పంచాయితీ అధికారులు చూస్తారని, గ్రామ ప్రజలు కొరుచున్నారు.

# తాండ్ర వినోద్ రావు విజయానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నేతల ప్రతిన






**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయానికి అవిశ్రాంత పోరాటం చేస్తామనిమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ,మహాజన సోషలిస్టు పార్టీ (ఎం ఎస్ పీ) నాయకులు ప్రతినబూనారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కూరపాటి సునీల్ అధ్యక్షతన బీజేపీ పార్లమెంట్ కార్యాలయం లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ మోడీ ని మరోసారి గెలిపించి మాదిగల సుదీర్ఘ కలను సాకారం చేస్తామని చెప్పారు. తమ డిమాండ్ ను పట్టించుకోకుండా ఇబ్బంది పెట్టిన బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ లను ఓడించి గుణపాఠం నేర్పాలని వక్తలు పిలుపునిచ్చారు. తమ డిమాండ్ నెరవేర్చడానికి కీలకమైన నిర్ణయం తీసుకున్న మోడీ ని సభ అభినందించింది. మంద కృష్ణ ఎంపీ అభ్యర్థి అనుకుని ప్రచారం చేయాలని బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు చెప్పారు. మోడీ పనితీరు నచ్చి, ఎం అర్ పీ ఎస్ చిరకాల డిమాండ్ నెరవేర్చడం కోసం బీ జే పీ కి మద్దతు ప్రకటించిన మంద కృష్ణ కి, వారి టీమ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. “ఇంత పెద్ద పోరాటాన్ని దశాబ్దాల పాటు నిర్వహించడం మామూలు విషయం కాదు అని, నమ్మిన సిద్ధాంతం కోసం, న్యాయమైన డిమాండ్ కోసం ఇన్నేళ్ల పాటు కృష్ణ కి అండ దండలు అందిస్తున్న నాయకులకు అందరికీ శుభాభినందనలు,” అని ఆయన అన్నారు సబ్ కా సాత్..సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్..అన్న ధృఢ సంకల్పంతో మోడీ పాలిస్తున్నారనీ, బడుగు, బలహీన, వెనుకబడిన, గిరిజన వర్గాలను గుండెలకి హత్తుకుని ఆయన అభివృద్ధి సాధిస్తున్నారని చెప్పారు. ఖమ్మాన్ని 400 సీట్ల జాబితాలో చేర్చడానికి కలిసి కృషి చేద్దామని నేతలు పిలుపునిచ్చారు. బీ జే పీ, టీ డీ పీ, జన సేన, ఎం ఆర్ పీ ఎస్, ఎం ఎస్ పీ కార్యకర్తలు, నేతలు కలిస్తే సాధ్యం కానిది ఏమీ లేదు. మీరు అన్నదమ్ముల్లా, అక్కాచెల్లెళ్ల లా కలిసి పనిచేయాలని మోడీ ని బలోపేతం చేయండి అని అన్నారు. ఈ సమావేశంలో తురగంటి అంజయ్య-ఎంఎస్పీ జిల్లా అద్యక్షులు, ఎం ఎస్ పీ నేతలు ఏపూరి వెంకటేశ్వర్లు, వంగూరి ఆనందరావు, వంచర్ల క్రాంతి, బచ్చల కూర వెంకటేశ్వర్లు, కొలిక పోగు వెంకటేశ్వర్లు, పగిడికాయల ఈదయ్యా, ధేపంగి రమణ, ఉటుకూరు రత్నాకర్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్, ఎం అర్ పీ ఎస్ నేత ఇనుపల్లి అశోక్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కోటమర్తి సుదర్శన్, రీగన్ ప్రతాప్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కూరపాటితో నామ మర్యాదపూర్వక భేటీ





**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం మమత ఆస్పత్రి రోడ్డులో ఫైవ్ ఇలిమెంట్స్ అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్న టీడీపీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటే శ్వర్లును శనివారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వర రావు, రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర తో కలిసి మర్యాదపూర్వకంగా కలసి మాట్లా డారు. ఈ సందర్భంగా వారిరువురి మధ్య గత స్మృతుల నేపథ్యంలో మాటా మంతి జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో ఉన్నప్పుడు జరిగిన బాబ్రీ ప్రాజెక్టు వద్ద సరిహద్దుల్లో జరిగిన గొడవ, పోలీస్ లాఠీ ఛార్జీలో గాయపడిన అంశాలను గుర్తు చేసుకున్నారు.తన కోసం అడ్డుపడిన అంశాన్ని గుర్తు చేసుకున్నారు. ఇంకా ఆనాటి పలు అంశాలపై ఈ సందర్భంగా వారిద్దరూ నెమరు వేసుకున్నారు. వారితో పాటు ఇంటూరి శేఖర్, మలీదు వెంకన్న , ఉన్నారు.

**ఇంటూరి శేఖర్ కు నామ పరామర్శ**

ఖమ్మం మమత ఆస్పత్రి రోడ్డులో నివాసం ఉంటున్న డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు ఇంటూరి శేఖర్ గారి స్వగృహానికి శనివారం ఎంపీ నామ నాగేశ్వరరావు గారు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారు వెళ్లి,మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మలీదు వెంకన్న, మోరంపూడి ప్రసాద్, నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గీతంమ్స్ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 6, సూర్య న్యూస్**
కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ మూడు సంవత్సరాల ఫలితాలలో గీతమ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు బీఎస్సీ, బీ జెడ్ సి, బీకాం, బిఏ గ్రూపులలో టౌన్ ఫస్ట్ ర్యాంకులతో అత్యధిక మార్కులు సాధించారు. ఈ సందర్భంగా గీతమ్స్, శాంతినికేతన్ కళాశాలల కరస్పాండెంట్ దొడ్డ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివితే అనుకున్న ఆశయాలను సాధించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ టి రమేష్ కళాశాల డైరెక్టర్లు అమంద్రారెడ్డి పి మురళీకృష్ణ సిహెచ్ వి కృష్ణారెడ్డి అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## రైతుల విషయంలో అలసత్వం వహిస్తే ఉద్యమాలు తప్పవు

### – రైతుల సమస్యల పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..

### –జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్



**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**
నియోజకవర్గ కేంద్రమైన మధిరలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రైతు దీక్ష చేపట్టారు. రైతు దీక్షలో జిల్లా పరిషత్ చైర్మన్ నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజ్ ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించిందని, మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులు సాగు చేసిన పంటలకు సాగునీరు అందక పంటలు తీవ్రంగా నష్టపోయారని, రైతులు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో విఫలమైందని విమర్శించారు. రైతుల సంక్షేమం పేరుతో హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రైతులకు అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలో జిల్లాలో సాగునీరు, త్రాగునీరు సమస్య తీవ్రంగా ఉందని, రిజర్వాయర్లు, చెరువులు ఎండిపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం వల్లే సాగునీరు, తాగునీటి సమస్య తలెత్తిందన్నారు. హామీలు ఇచ్చి ప్రజా సమస్యలు గాలికి వదిలేసారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైతుల సమస్యల పరిష్కరించేంత వరకు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి అరిగి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణ రెడ్డి,బోనకల్ మండల పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ చావా వేణుబాబు,రంగిశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అప్పారావు, కౌన్సిలరీ ఇక్బాల్, ప్యారి, బి వి ఆర్, యూత్ లీడర్ అబ్బూరి రామన్,తిమోతి, వెంకటయ్య, ఎంపీటీసీ నాగేశ్వరావు, కోటిరెడ్డి, సర్పంచ్లు బొగ్గుల వీరారెడ్డి, పెద్ద బుచ్చయ్య, బుర్రి బాబు,రామి రెడ్డి, ప్రసాద్, తోక వెంకయ్య,వీర బాబు,ఏర్రయ్య,తోగరు ఓంకార్,కొత్తపల్లి నరసింహా రావు, బత్తుల శ్రీను, వేములపల్లి శ్రీను, జేవీ రెడ్డి, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, మూడు జాంబు,నాగులవంచ రామారావు, గుగులోత్ కృష్ణ,వేల్పుల శివ,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 6, సూర్య న్యూస్**
భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. అనంతరం రేజర్ల గ్రామంలో లంచ్ బైటేక్ కార్యక్రమం లో భాగంగా మూడు పోలింగ్ కేంద్రాల్లో బూత్ అధ్యక్షులతో కలసి భోజనం చేశారు. కార్యక్రమంలో బిజెపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు , జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఆచంట నాగస్వామి, పాల నాగ సురేంద్ర రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు భీమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి , దేశి రెడ్డి సంజీవరెడ్డి, సాలి కృష్ణ స్వామి , షేక్ సుభాని , వందనం భాస్కర రావు, వేముల లక్ష్మీనారాయణ , కార్తీక్ యాదవ్, మధుసూదన్ రావు , కార్యకర్తలు మరియు బూత్ ఆద్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

## జనజాతర ఛలో తుక్కుగూడ :





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (6) :**
మండల పరిధిలోని తాళ్లూరు వెంకటాపురం, గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారాధ్యంలో మంత్రులు తుమ్మల, పొంగులేటి, భట్టి, రేనుకమ్మ ఆదేశాల మేరకు ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు ఆధ్వర్యంలో ఆయన పార్టీ జండా ఊపి సభ కు వెళ్ళే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఛలో తుక్కగూడ సభకు గ్రామం నుండి తోటకూర అనుచరులు భారీగా సభకు తరలి వెళ్లారు.అనంతరం శేషగిరి మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఛలో తుక్కగూడ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారని గిరి అన్నారు. అందులో భాగంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యార్థి ఎవరైనా అత్యధిక మెజారిటీతో గెలిపించడం ఖాయమని తోటకూర శేషగిరిరావు, జోస్యం చెప్పారు. ఈ కారక్రమంలో తోటకూర అనుచరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 07, ఏప్రిల్ 2024

# ప్రజలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేలు ఇవ్వాలి ధర్నాలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా**



**అశ్వారావుపేట సూర్య,( మేజర్‌న్యూస్)**–ప్రజలను గాలికి వదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, రైతులను పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకు శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమంత్రి ఎవరు అంటే ఇంకా కేసీఆర్ అని ప్రజలు అనుకుంటున్నారని, రైతులు ఇబ్బందీ పడుతుంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధైర్యం చెప్పడానికి మండుటెండలో పొలానికి వెళ్లి రైతులను ఓదార్చుతుంటే ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏసిలో క్రికెట్ చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలను గాలికి వదిలేసి దర్జాగా ఎంజాయ్ చేయడాన్ని ప్రజా పాలన అంటారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు సమస్య వచ్చిన వెంటనే జిల్లాల్లో పర్యటించి అండగా నిలిచారని మరి ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి ఎం చేస్తున్నారని అన్నారు. వెంటనే తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వరి రైతులకు రూ.500ల బోనస్ ఇవ్వాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేలు ఇవ్వాలని, సాగర్ ఎడమకాలువకు నీళ్ళు విడుదల చేసి ప్రజల నీటి సమస్యను పరిష్కరించాలని, రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, వైస్ ఎంపిపి ఫణీంద్ర, మోహన్ రెడ్డి, వెంకన్న బాబు, సత్యవరాపు సంపూర్ణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్, నారం రాజశేఖర్, జూపల్లి రమణారావు, బజారయ్య, అబ్దుల్‌జిన్నా తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు సేకరణ పనులు చేపట్టాలి

**రెవెన్యూ కార్యాలయంలో ప్రజాపంథా వినతి**



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–తునికాకు సేకరణ పనులు వెంటనే చేపట్టాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్, జిల్లా నాయకుడు కంగాల కల్లయ్య, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు లు మాట్లాడుతూ ఈ సంవత్సరానికి సంబంధించిన తునికాకు సీజన్ లో ఆకు సేకరణ పనులు సకాలంలో చేపట్టి ఏజెన్సీ ప్రాంతంలో పేదలకు, ఆదివాసులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. 2024 తునికాకు సీజన్ లో వేలం కాని యూనిట్లను వెంటనే ప్రభుత్వమే చేపట్టి ఆకు సేకరణ చర్యలు తీసుకోవాలని 50 ఆకుల తునికాకు కట్టకు రూ. 5 ధర నిర్ణయించాలని, అలాగే బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, బోనస్ బకాయిలు వెంటనే తునికాకు సేకరణ కార్మికులకు చెల్లించాలని, కల్లేదారి కమీషన్ పెంచాలని కోరారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా మండల నాయకులు బాడిస లక్ష్మణ్ రావు, కంగాల భూలక్ష్మి, గొంది లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి "రధోత్సవం" (శోభాయాత్ర)



పాల్వంచ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణం శ్రీనివాసకాలనీ శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం ముగింపులో భాగంగా ఆలయ ప్రధానార్చకులు తోలేటి నగేష్ శర్మ, ఆలయ అర్చకులు ఫణిరాజచార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రాలతో పూజలు నిర్వహించగా, ఈ రోజు స్వామి వారిని భక్తుల దర్శనార్థం అంగరంగ వైభవంగా అలంకరంచి రథంపై పాల్వంచ పట్టణ పురవీధుల గుండా శోభాయాత్రగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో బయలుదేరి భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించడం జరిగింది. ఈ యొక్క రథయాత్రలో భక్తులు అనేకమంది గోవిందా గోవిందా అనే నామస్మరణతో స్వామి వారి రథంను లాగుతూ ఎంతో పుణ్యంగా భావిస్తూ ఈ రథయాత్రలో పాలుపంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తసమాజ మండలి అధ్యక్షులు ఆరుట్ల లక్ష్మణా చార్యులు, ప్రధాన కార్యదర్శి ధర్మపురి రాము, సమన్వయకర్త ఊకె భద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రామకృష్ణ, కోశాధికారి తాటికొండ శ్రీలత, ఉపాధ్యక్షులు పిట్టా లక్ష్మిరెడ్డి, బండి నారాయణ, సలహా మండలి సభ్యులు వంకదారు నర్సింహాకుమార్, కిలారు పురుషోత్తం, కొదుమూరి సత్యనారాయణ, వేమూరి వేంకటేశ్వరరావు, కంతాల వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, సువ్వారపు వెంకటేశ్వరరావు, కనగాల శ్రీనివాసరావు, శాఖమూరి వెంకటేశ్వరరావు, ఓం ప్రకాశ్ మంత్రి, ప్రచార కార్యదర్శి జిన్నె రమేష్, సేవాదళ్ ఆర్గనైజర్ బండి రాంజీ అంబేద్కర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎటుకూరి నరేష్, కార్యదర్శులు గడ్డం వెంకట సుబ్బయ్య, గడ్డం వెంకటనారాయణ, కార్యవర్గ సభ్యులు నల్లి సురేష్, నాయిని సందీప్, కూడలి సంఘమిత్ర, చనుమోలు శ్రీనివాసరావు, సలహా మండలి సభ్యులు, భక్త సమాజ మండలి కార్యవర్గ సభ్యులు, మహిళా కమిటి సభ్యులు, సేవాదళ్ సభ్యులు, పాల్వంచ పట్టణ పుర ప్రముఖులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి మనిషి ఎనిమిది వేల అడుగులు వేస్తేనే ఆరోగ్యం

– డిగ్రీ ప్రిన్సిపాల్ పోలవరపు పద్మ.




ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ప్రతి మనిషి రోజుకు 8 వేల అడుగులు నడక ప్రయాణం చేయాలని అప్పుడే మనిషికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోలవరం పద్మా అన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగము, భాగ్య హెల్త్ క్లబ్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలోశనివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా హాజరైన, ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోలారపు పద్మ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ తమ యొక్క ఆహారపు అలవాట్లను మెరుగుపరుచుకోవాలని,బలవర్ధక ఆహారపు అలవాట్లతో జీవనశైలిని కొనసాగించాలని, ప్రతిరోజు వ్యాయామముతో కూడిన ఆరోగ్య అలవాట్లను మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భాగ్య హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్, బి.చెంచురత్నయ్య మాట్లాడుతూ శ్రమలేని జీవితం వలన అనకే వ్యాధులు సంభవిస్తున్నామని తెలియజేశారు. .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజు మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు గురికాకుండా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బిందు శ్రీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోడేటి రాజు, భాగ్య హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ బి చెంచు రత్నయ్య , ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ కే.కిరణ్ కుమార్,.ఇంద్రాణి వృక్షశాస్త్ర అధ్యాపకురాలు,బి సరిత, డాక్టర్ సి.హెచ్.రమేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

– ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సభలో పోలారపు పద్మ



ఇల్లందు ,సూర్య (మేజర్ న్యూస్ )–స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్.ఎస్.ఎస్, భాగ్య హెల్త్ క్లబ్ ల అధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా హాజరైన,డాక్టర్ పోలారపు పద్మ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ తమ యొక్క ఆహారపు అలవాట్లను మెరుగుపరుచుకోవాలని,బలవర్ధక ఆహారపు అలవాట్లతో జీవనశైలిని కొనసాగించాలని, ప్రతిరోజు వ్యాయామముతో కూడిన ఆరోగ్య అలవాట్లను మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. భాగ్య హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్, బి.చెంచురత్నయ్య మాట్లాడుతూ శ్రమలేని జీవితం వలన అనకే వ్యాధులు సంభవిస్తున్నామని తెలిపారు . ముఖ్యంగా ప్రతి మనిషి 8000 అడుగులు రోజుకు నడక ప్రయాణం చేయాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజు మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు గురికాకుండా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బిందు శ్రీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోడేటి రాజు, భాగ్య హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ బి చెంచు రత్నయ్య , ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ కే.కిరణ్ కుమార్,ఇంద్రాణి వృక్షశాస్త్ర అధ్యాపకురాలు,బి సరిత గణిత శాస్త్ర అధ్యాపకురాలు, డాక్టర్ సి.హెచ్.రమేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిటి రణదీవేకు ఘనంగా నివాళులర్పించిన సిఐటియు

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు ఏలూరి భవన్లో సీఐటీయూ వ్యవస్థాపక అఖిలభారత నాయకులు బీ టీ రణదీవే 34వ వర్ధంతిని పురస్కరించుకొని ఇల్లందు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సిఐటియు సీనియర్ నాయకులు కూకట్ల శంకర అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ బి. టి. ఆర్ మహిళా కార్మికుల పట్ల సామాజిక అసమానతలు ఎదుర్కొంటున్నటువంటి కార్మిక వర్గం పట్ల ఎనలేని కృషి చేసిన మహానీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, నల్లి నరసయ్య,ఎం వీరయ్య, లక్ష్మీనారాయణ, సిహెచ్ శ్రీను,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోండి..

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మండల వ్యవసాయ శాఖ అధికారి..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శీలం చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. రబీ సీజన్ కు సంబంధించి మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన శనివారం సందర్శించి , ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా తమ పండించిన ధాన్యాన్ని నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవచ్చు అన్నారు. మండలంలో ఏప్రిల్ 1 నుండి గుంపెన, నరసాపురం, మర్రిగూడెం, అన్నపురెడ్డిపల్లి, నామవరం, అబ్బుగూడెం గ్రామాల్లో గుంపిన సొసైటీ ఆధ్వర్యంలో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలు, నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ధాన్యాన్ని వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి కూపన్ అందించిన తర్వాతే కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం సంధ్యారాణి, ఎం ప్రశాంత్, గుంపెన సొసైటీ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

## తుక్కుగూడ భహిరంగ సభకు హాజరైన కేజీఎం ఏరియా ఐ ఎన్ టీ యు సి నాయకులు.



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న జన జాతర భహిరంగ సభకు కొత్తగూడెం నుండి రాష్ట్రా మంత్రి వర్యులు పొంగులేటి శీనన్న నాయకత్వంలో కేజీఎం ఏరియా నుండి ఐ ఎన్ టీ యు సి నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ భహిరంగ సభ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ,ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే , రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితదితర నాయకులు త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికల లో మ్యాన్ ఫ్యాస్టో లో భాగంగా ఐదు గ్యారంటీలను ప్రకటించడం జరుగుతుంది. ఈ భహిరంగ సభకు హాజరైన నాయకులు జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, పెద్దబాబు,చీకటి కార్తీక్, మసూద్,ఐ ఎన్ టీ యు సి నాయకులు కేజీఎం ఏరియ వైస్ ప్రెసిడెంట్ రజాక్,కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం రావు, భీముడు,గోపి కుమారస్వామి, చిలక రాజయ్య ,మోహన్ రెడ్డి, కొమరయ్య,అనూక్ రాజ్, సత్యనారాయణ రెడ్డి,సుందర్ రాజు ,సుందర్లాల్ కోరి,పాషా, బాల,కనకరాజు, వెంకన్న,శివ కళ్యాణ్, సుధీర్, జగన్, గణేష్ , రమేష్, రవి, శంకర్ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూకలను పరామర్శించిన గద్దల

పాల్వంచ, సూర్య ( మేజర్ న్యూస్)-ఇటీవలే ప్రమాదవశాత్తు గాయపడిన పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావుని శనివారం పాల్వంచలోని ఆయన నివాసంలో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ పరామర్శించారు. ఆయనతోపాటు మండల బీసీ సెల్ అధ్యక్షులు కట్ట సోమయ్య ఉన్నారు.



## వడ్డె దెబ్బ తగలకుండా జాగ్రత్తలు వహించండి

**-చర్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ సూచనలు**





చర్ల ,సూర్య (మేజర్ న్యూస్)-ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చర్ల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ తెలిపారు. శనివారం మండలంలోని పూజారి గూడెం గ్రామంలో ఉచిత మెగా వైద్య విబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచిస్పందన వచ్చి నట్లు ఆయన వివరించారు మరి ముఖ్యంగా ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు చిన్న చిన్న వ్యాధులకు జ్వరాలకు వైద్యం అందించటం జరిగినదని . ఎండలు తీవ్రంగా ఉన్నందున అందరు చాలా జాగర్త గా ఉండాలి అని ఏమైనా పనులు ఉంటే ఉదయం సాయకాలం లో పూర్తి చేసుకోవాలని మధ్యాహ్నా సమయం లో బయట తిరగటం ప్రమాదం అని అత్యవసరం అయితే తలకి టోపీ , గొడుగు వంటివి వాడాలని తెలియ జేశారు. ఎక్కువ గా నీరు మజ్జిగ లేదా జావ తరుచుగా తీసుకోవటం మంచిది అని తెలియ జేశారు. ఎవరికైనా వాంతులు విరోచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా గవ్నమెంట్ హాస్పిటల్ కి తీసుకు రావాలని అక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయి అని తెలియ జేశారు. ఉపాధి హామీ పనులకు , లేదా వ్యవసాయ పని ఉన్నవాళ్లు మా ఆశ కార్యకర్త ల వద్ద నుండి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు తీసుకొని ఉపయోగించుకోవాలని తెలియ జేశారు. అనంతరం అంగన్వాడీ సెంటర్ లో జరుగుతున్న పిల్లలకు వేసే టీకాల కార్యక్రమం పరిశీలించటం జరిగినదని తెలియజేశారు. ఈ కార్ర్యమంలో , హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వేణు గోపాల్ కృష్ణ, హెల్త్ సూపర్ వైజర్ రాం ప్రసాద్,మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ శిరీష, హెల్త్ అసిస్టెంట్స్ లలిత ,ధర్మారావు ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టాహాసంగా నేడు పొద్దుటూరు ప్రమాణస్వీకారం





ఇల్లందు,సూర్య, (మేజర్ న్యూస్)- ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలను తలపించాయి. ఇటీవలే ఆ సంఘం ఎన్నికలు హోరాహోరిగా జరిగాయి. ఎన్నికలు నువ్వా నేనా అన్నట్లుగా జరగడంతో విజయం ఎవరు వైపు ఉంటుందో సభ్యుల్లో ఆందోళన నెలకొంది. రసవత్తరంగా జరిగిన ఎన్నికల్లో ప్రొద్దుటూరు నాగేశ్వరరావు తన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మండల నూతన అధ్యక్షుడిగా విజయం సాధించిన ప్రొద్దుటూరు నాగేశ్వరావు మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల సంక్షేమం దిశగా అడుగులు వేస్తూ పని చేస్తానన్నారు. సంఘంలో ఉన్న సభ్యులందరి సహాయ సహకారాలతో ఆర్యవైశ్యులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ ఫలాలను తీసుకొచ్చేలా కృషి చేస్తానన్నారు. తన వెన్నంటి ఉండి తన విజయానికి కృషిచేసిన ఆర్యవైశు ్యలందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. నూతన ఆర్యవైశ్య మండల అధ్యక్షుడిగా ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ప్రమాణస్వీకారం చేపట్టనున్నట్లు తెలిపారు. నాతోపాటు పట్టణాధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నికైన అర్వపల్లి రాధాకృష్ణ సైతం ప్రమాణస్వీకారం చేయబోతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వివిధ విభాగాలలో ఉన్నటువంటి కొంతమంది సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తున్నారని అన్నారు.

## తెలుగు రాష్ట్రాల స్థాయి కవితా పోటీల ఫలితాలను ప్రకటించిన పాల్వంచ కళాపరిషత్

పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- క్రోధి నామ సంవత్సర తెలుగు ఉగాది సందర్భంగా పాల్వంచ కళాపరిషత్ ఉభయ రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన కవితల పోటీల ఫలితాలను కళా పరిషత్ సభ్యులు మరియు న్యాయ నిర్ణీత శరం శెట్టి కాంతారావు ఆధ్వర్యంలో ప్రకటించారు. విజేతలకు ఈనెల 10వ తేదీ సాయంత్రం వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణం అంబేద్కర్ సెంటర్లో జరిగే ఉగాది ఉత్సవాల వేదికపై బహుమతి ప్రధానం చేస్తామని తెలిపారు. విజేతలు వేదికపై తమ తమ కవితలను వినిపించవలసి ఉంటుందన్నారు. విజేతలందరికీ పాల్వంచ కళాపరిషత్ తరపున అభినందనలు తెలిపారు. పాల్వంచ విచ్చేసిన విజేతలైన కవులకు ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి నుంచి 30 మంది కవులు తమ కవిత్వాలను టెలిఫోన్ టాపింగ్ అనే అంశంపై రాసి పంపడం జరిగింది. ఇందులో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు ముగ్గురికి ప్రోత్సాహక బహుమతులు కూడా ప్రకటించబడ్డాయి. కటుకోర్ఖ్వుల రమేష్ - రెప్పలేని కన్ను - ఖమ్మం,బండ్ల మాధవరావు - నల్ల రహస్యాలు , విజయవాడ,గోపగాని రవీందర్ , గమనమంతా రహస్యమే మంచిర్యాల,పాణిగ్రాహి రాజశేఖర్ - సమాచార శౌర్యం - మీ కెంతధైర్యం విజయవాడ శింగరాజు శ్రీనివాసరావు - మండే సూరీడు - ఒంగోలు,సొతుకు రత్న జానకి - చరిత్ర హీనులు - మందమర్రి గెలుపొందారు.



# అంగన్వాడీలకు రిటైర్మెంట్ గా రూ.5 లక్షలు ఇవ్వాలి

**౦ ప్రతి నెల వస్తున్న జీవితంలో సగం పెన్షన్ రూ.6500 ఇవ్వాలి**





కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-నెంబర్ 1334 /ఐసి డిఎస్-1/2024, తేదీ03/04/2024 ను తక్షణమే ఉపసంహరించుకోవాలనీ, సమ్మె కాలం హామీలు అమలు చేయాలని,తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినత్ పత్రం ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా అంగన్వాడీలు చాలీచాలని జీతాలతో అనేక ఇబ్బందులు పడుతూ సెంటర్ పిల్లలను తల్లులను తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ రిటైర్మెంట్ సమయంలోనైనా మెరుగైనటువంటి రిటైర్మెంట్ సౌకర్యం కల్పించకుండా కేవలం టీచర్స్ కు లక్ష హెల్పర్స్ కు 50 వేలు ఇస్తానని మే మో విడుదల చేయటం చాలా అన్యాయమని అన్నారు.ఐదు సంవత్సరాలు పాలనలో ఉండి దిగిపోయినటువంటి ప్రజా ప్రతినిధులకు లక్షల్లో పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వం 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్వాడీలకు ఎందుకు ఇవ్వరు అని ప్రశ్నించారు తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ పది ప్రకారం 2024 ఏప్రిల్ 30 నాటికి 65 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ టీచర్స్ కు లక్ష హెల్పర్స్ 50,000 చెల్లి ఇస్తామని 65 సంవత్సరాల నుండి నా సేకరించాలని క్రిందిస్థాయి అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది ప్రభుత్వం జారీ చేసిన మేము ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు రిటైర్మెంట్ గా టీచర్స్‌కు ఐదు లక్షలు హెల్పర్స్ 2.50 00వేలు ఇవ్వాలని వస్తున్న జీవితం లో ప్రతి నెల వస్తున్న జీవితంలో సగం పెన్షన్ లేనిపక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు .అంగన్వాడీలు 24 రోజుల సమ్మె కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం టీచర్స్ కు రెండు లక్షలు హెల్పర్స్ కు లక్ష ఆసరా పెన్షన్ కాకుండా అదనంగా పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చారు కానీ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చాక ఆ సమ్మె కాలం హామీలు కూడా అమలు చేయకపోవడం సరైనది కాదని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్ సెల్ వ్యతిరేకించిన పాత జీవో ఉత్తరులను మళ్ళీ ముందుకు తెచ్చి అమలు చేయడం బాధాకరమని అన్నా కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ మనోభావాలను ఏమాత్రం పరిగణంలోకి తీసుకోవడం లేదని అంగన్వాడి ఉద్యోగులు ఆర్థికంగా కష్టం కలిగించే చర్యలు చేపడుతూ ఏకపక్షంగా వేగితే వేగవంతంగా పోతున్నదని ఇప్పటికే అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వానికి అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పరిష్కారం చేయకపోవడం బాధాకరం ఎన్నికల సందర్భంగా అంగన్వాడి ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక తను ఇచ్చిన హామీలను మర్చిపోవడం ఏ కాకుండా గత ప్రభుత్వ హామీలు కూడా అమలు చేయకుండా అంగన్వాడి ఉద్యోగులను మోసం చేయడమేనని అన్నారు. ఎప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి మేము ఉపసంహరిస్తూ మెరుగైనటువంటి రిటైర్మెంట్ సౌకర్యం కల్పిస్తూ జీవో ఇవ్వాలని అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే సత్య సిఐటి జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ అంగన్వాడి జిల్లా ఉపాధ్యక్షులు కళావతి ఇలా నాయకులు అచ్చమ్మ రమ్య భాను తదితరులు పాల్గొన్నారు.

## చలో తుక్కగూఢ జన జాతర సభ..

**-జడ్పీ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్ రావు,,కొత్వాల శ్రీనువాసు రావు,,తూము చౌదరి, ఆళ్లమురళి, నాగేంద్ర త్రివేది**



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలో తుక్కగుడ జన జాతర మహాసభకు భారీ సంఖ్యలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఉదయం బయలుదేరారు .త్వరలో రాష్ట్రంలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ శివారు ప్రాంతమైన తుక్కగుడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సభకు భారీ కాన్వాయ్ తో సుమారు 3000 మంది సభకు బయలుదేరి వెళ్లారు .గతంలో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో తుక్కగూడలో ఎన్నికల ప్రచారం ప్రారంభించి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. అదే సెంటిమెంటును పాటిస్తూ త్వరలో రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా తుక్కుగూడ నుంచి ప్రారంభించి ఆ సభ ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, తదితరులు జనజాతర సభలో పాల్గొంటారు...ఈ సభకు బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు అయిత గంగాధర్, ఎర్రంశెట్టి ముత్తయ్య, పెదబాబు, ఐ ఎన్ టి యు సి నాయకులు రజాక్, చీకటి కార్తీక్, భాగం మోహన్ రావు, లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణె%శీ%. శ్రీనివాస్, జిల్లా మైనారిటీ కార్యదర్శి గౌస్ పాషా,సత్తిరెడ్డి, కనకరాజు, సుందర్లాల్ కోరి,చిన్ని, తాటి తిరుమలేష్, సూరిబాబు, కాక. లక్ష్మణ్,రంజిత్, నరేష్, వెంకటేష్, మహేష్, సాయి, విజయ్, రామకృష్ణ, సంతోష్, రాంచందర్, తదితరులు ఉన్నారు .



## చిన్ననాటి నుండే పిల్లలకు మానవతా విలువలు నేర్పాలి.



కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-సాటివారి పట్ల ప్రేమానురాగాలు ఆప్యాయత అనురాగాలు కలిగి మంచి మానవతా వాదులు గా జీవించే లా పిల్లలకు శిక్షణ గరపడం ఎంతో అవసరం అని జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం అధ్యక్షురాలు ఫాతిమా అన్నారు.రంజాన్ మాసం సందర్భంగా రుద్రం పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మస్జిద్ ఎ ఖూభా లైబ్రరీ లో జరిగిన చిన్న పిల్లల ఇఫ్తార్ విందులో పాలుగోని ఆమె మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి భావి పౌరులని చిన్న వయసులోనే వారిలో సాటి మానవుల పట్ల మంచి మానవతా గుణాలు కలిగి జీవించేలా శిక్షణ ఇవ్వడం చాలా అవసరమని అన్నారు.రంజాన్ ఉపవాసాల ద్వారా ఆకలి అంటే ఏమిటో స్వయం గా అనుభవించి సమాజం లోని ఆకలితో బాధ పడేవారికి సహాయం చేసే గుణం అలవర్చుకోవాలి. పండుగ రోజున కూడా ఫిత్రా దానం కుటుంబ సభ్యులు అందరూ ఒక్కొక్కరు కనీసం వంద రూపాయలు జమా చేసి పేదవారు సైతం ఆనందంగా పండుగ చేసుకునేలా సహాయపడాలి. అందుకే రంజాన్ ను ఈదుల్ ఫిత్ర్ అని అంటారు.నేడు చిన్న పిల్లలు సెల్ ఫోన్ల మాయలో పడి మంచి మానవతామరచి పోతున్నారు. కనుక జమాతే ఇస్లామి హింద్ ప్రతి రెండవ ఆదివారం చిన్న పిల్లల దార్మీక కార్యక్రమం జరుగుతుంది అని మీ పిల్లలను పంపిస్తే మంచి శిక్షణ లభిస్తుంది అని వారి బంగారు భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో జమాత్ సభ్యులు షమీమ్ పర్వీన్, పర్వీన్ బాను, షాహీన్, షహేనాజ్, పర్వీన్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## చర్ల లో ఘనంగా బిజెపి 44 వ వ్యవస్థాపక దినోత్సవం..





చర్ల , సూర్య (మేజర్ న్యూస్)- భారతీయ జనతా పార్టీ 44 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శనివారం చర్ల మండలంలో భారతీయజనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు వారి ఇంటి పై బిజెపి జెండాను ఎగురవేశారు.అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్ లోని మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం లో పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జనసంఘ్ నాటి నుండి భారతీయ జనతా పార్టీ కార్యకర్త గా సేవలు అందిస్తున్న సీనియర్నాయకులు ముత్తారం రత్తయ్యను ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్ ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా బిట్రగుంట క్రాంతికుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం దేవానగరం వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో టిఫిన్ బైటక్ కార్యక్రమం ను నిర్వహించారు ..ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు శ్రీధర రామ చంద్రయ్య, మండల అధ్యక్షులు నక్క కన్నారావు, ఉపాధ్యక్షులు ముత్తారం రత్తయ్య, ప్రధాన కార్యదర్శి పుగాకు పూర్ణ చందు,ఎడవల్లి శేషగిరిరావు, చిడెం లీలా జగన్మోహన్ రావు, కొండేటి చంద్ర శేఖర్, ఆలం సమ్మయ్య , సోమరాజు, చింతూరి విశ్వనాధం, మణికరావు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని గట్టు మల్ల పంచాయతీ పరిధిలో గోత్తి కోయ గ్రామంలో ఉన్న గంగమ్మ కాలనీ అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ శనివారం సందర్శించారు. అంగన్వాడీ ద్వారా అందుతున్న సేవలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సరుకుల నాణ్యత కూడా పరిశీలించడం జరిగింది. వారి వెంట జిల్లా అధికారులు మండల అధికారులు, గ్రామ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రెటరీ , సెక్టార్ సూపర్వైజర్ అశోక కుమారి, అంగన్వాడి టీచర్ జ్యోతి గ్రామస్తులు సోడి గంగయ్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



# అక్రమ కట్టడాలను కూల్చివేసిన కొత్తగూడెం ఏరియా సిబ్బంది



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )– ఎవరైనా అక్రమ కట్టడాలను నిర్మించినట్లయితే కంపెనీ నియమ నిబంధనల ప్రకారం కూల్చి వేయడం జరుగుతుంది. శనివారం కొత్తగూడెం ఏరియా ఏ.ఎస్.బి నగర్, సోలార్ ప్లాంట్ పక్కన గల బేతనియలోని కంపెనీ స్థలం నందు అక్రమ కట్టడం నిర్మించినట్లు జనరల్ మేనేజర్ నోటీసులోకి రావడం జరిగింది. ఆ సమాచారం వచ్చిన వెంటనే స్పందించి అట్టి అక్రమ కట్టడాలను కూల్చివేయడం కొరకు సంబంధిత ఎస్టేట్స్ అధికారులు సెక్యూరిటీ అధికారులను అక్కడికి పంపించి, అట్టి అక్రమ కట్టడాలను కూల్చడం జరిగింది.అలాగే అక్రమ కట్టడాలను ఎవరు నిర్మించిన కూల్చివేయడం జరుగుతుందని అట్టి అక్రమ కట్టడాలను నిర్మించుటకు ఖర్చు చేసిన సొమ్ము వృధాగా పోతుందని కాబట్టి కంపెనీ స్థలంలో ఎవరైనా అక్రమ కట్టడాలను నిర్మించినట్లయితే వాటిని కూల్చివేసి , కంపెనీ నియమ నిబంధన ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని తెలియజేశారు. అలాగే ఎస్టేట్స్ మరియు సెక్యూరిటీ సిబ్బంది రెగ్యులర్ గా నిఘా పెట్టడం జరుగుతుందని గతంలో చాలాసార్లు సంబంధిత ఎస్టేట్స్ అధికారులు మరియు సెక్యూరిటీ అధికారులు పలుమార్లు అక్రమ కట్టడాలను కట్టవద్దని రుక్మిణి, ప్రజా ప్రతినిధిని హెచ్చరించినప్పటికి వారు అట్టి విషయాలను ధిక్కరించి అక్రమ కట్టడాలను నిర్మించడం జరిగింది కావున అట్టి అక్రమ కట్టడాలను కూల్చి వేయడం జరిగింది.కావున ఇట్టి అక్రమ కట్టడాలను కంపెనీ స్థలంలో ఎవరు నిర్మించవద్దని ఇట్టి నిర్మాణం నందు ఎటువంటి వివక్షలకు తావు లేకుండా అక్రమ కట్టడాలను నిర్మించిన వారిపై చర్యలు తీసుకొని పడతాయని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు తెలిపారు .



## రామవరం అంబేద్కర్ పార్క్‌ను సందర్శించిన ఏజీఎం.





కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )– రామవరం ఏరియా లో అంబేద్కర్ పార్క్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, పార్క్ నిర్మాణ కమిటీ సభ్యులు తొగరు రాజశేఖర్ సింగరేణి యాజమాన్యాన్నికి విజ్ఞప్తి చేశారు . ఇందుకు సంబంధించి కొత్తగూడెం ఏరియా ఏజీఎం సివిల్ రామకృష్ణ గారు ప్రాంతం నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ పార్కు సందర్శించి వాకింగ్ ట్రాక్ మరపత్తులు చేపడతామని, ఓపెన్ జిమ్, చిన్నపిల్లలకు సంబంధించిన ఆటల ఇన్స్ట్రుమెంట్ నిర్మాణం చేయుటకు కొరకు వెల్ఫేర్ అధికారులకు తెలుపుతామని, సెక్యూరిటీకి మరియు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కు సంబంధించి తమ అధికారులతో మాట్లాడతామని పేర్కొన్నారు. ఈ పార్కును సింగరేణి వెల్ఫేర్ నిధులతో ఆధునికరణంగా అభివృద్ధి చేయుటకు తమ వంతు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిజీఎం రాజారాం, సూపర్వైజర్ మర్రి శ్రీనివాస్, ఏరియా వాసులు సుధాకర్ రెడ్డి, పద్మారావు, మున్నా బేగం, సందీప్ రాజేశ్వరరావు, లక్ష్మణ్, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం :





కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శనివారం జిల్లా కోర్టులలోని సమావేశ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాటిల్ వసంత్ మాట్లాడుతూ.ప్రతి కేసు వివరాలు,కేసులలో వారెంట్లు పెండింగు, వారెంట్లు అమలుపరచు విధానము, వారెంట్స్ అమలుపరచలేనివాటిలో జామినిదారులకు నోటీసులు ఇవ్వాలని, సాక్షాలకు వచ్చిన సాక్షిలను ప్రతి కేసులో త్వర త్వరగా ప్రవేశపెట్టాలని,కేసుల తుది తీర్పుకు సహకరించాలని, పాత కేసులలో త్వర త్వరగా సాక్షులను ప్రవేశపెట్టాలని, ఐపీసీ కేసులు,ఫోక్ సో కేసులు, చెక్కు కేసులలో వారంట్లను త్వరితగతిన అమలుపరచాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, రెండవదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ,, సుపరింటెండెంట్ అఫ్ పోలీస్ బిరుదు రాజు రోహిత్ రాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వెలగల నాగిరెడ్డి, రావి విజయ్ కుమార్, డి సి ఆర్ బి డి ఎస్ పి ఎమ్.మల్లయ్య స్వామి, కొత్తగూడెం డిఎస్పి ఎండి అబ్దుల్ రెహమాన్,ఇల్లందు డిఎస్పీ ఎన్.చంద్రభాను, అసిస్టెంట్ సూపర్డెంట్ ప్రొబేషన్ ,ఎక్సైజ్ బి.కరంచంద్, కొత్తగూడెం త్రీటౌన్ సిఐ కే. శివ ప్రసాద్, సైబర్ క్రైమ్ సీఐ ఎస్. జితేందర్, గుండాల సిఐ ఎల్ రవీందర్, టేకులపల్లి సీఐ టి.సురేష్, అశ్వరావుపేట సిఐ కే. జితేందర్, పాల్వంచ సీఐ వి.వినోద్ కుమార్, ఏడుల్ల బయ్యారం సీఐ టీ కరుణాకర్, భద్రాచలం టౌన్ ఎస్ఐ వై సంజీవరావు, ఇల్లందు ఎస్ హెచ్ ఓ టి కరుణాకర్, పోలీసు అధికారులు,ఏఎస్ఐలు, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు, కోర్టు లైజన్ ఆఫీసర్లు , జిల్లా కలెక్టర్ ఆఫీస్ లీగల్ సూపరింటే %శీ%డెంట్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ పురుషోత్తం, కొత్తగూడెం మున్సిపల్ ఆర్ ఐ ప్రసాద్, ఆర్ అండ్ బి ఏ ఈ, హాజరయ్యారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన వేదపండితులు కామవరపు విజయమారుతీ శర్మ





దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )– రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్ష లో ఉన్న ముస్లిం సోదరులకు పట్టణ వేదపండితులు బ్రహ్మశ్రీ శ్రీ కామవరపు విజయమారుతి శర్మ శనివారం ఇఫ్తార్ విందును స్థానిక మసీద్ లో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులతో, దీక్షలో ఉన్న పిల్లలతో సంతోషంగా గడిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం సంతోషం గా ఉందని అన్నారు హిందూ ముస్లిం అన్నదమ్ముల లా కలసి మెలసి ఉండాలని కోరారు ప్రతి రంజాన్ కు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసే భాగ్యన్ని కలిగించాలని మసీద్ కమిటీ సభ్యులను కోరారు ఈ కార్యక్రమం లో మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ దస్తగీర్, సెక్రటరీ షేక్ అబ్దుల్ గౌస్, మసీద్ ఇమామ్ ఫయాజ్, ఎండీ రహీమ్ (హాజీ )షేక్ గోరె, ఎండీ సాలార్, నజిముల్లా, యాసిన్, షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.